జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శనివారం 19 సెప్టెంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 79 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

# పొరుగు 'చేపే' ముద్దు!



- పక్క రాష్ట్రాల నుంచి చేప పిల్లల కొనుగోలుకు ఏటా.. రూ.90 కోట్ల వ్యయం
- రాష్ట్రంలో 500 ఎకరాల్లో 28 చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు
- 21 కేంద్రాలు పూర్తిస్థాయిలో వినియోగానికి అనుకూలం..
- ఏటా 120 కోట్ల చేప పిల్లలు ఉత్పత్తి చేసే సామర్థ్యం
- కానీ కొన్ని పరిమిత స్థాయిలోనే వినియోగం..ఆక్రమణల్లో మరికొన్ని
- సమర్థవంతమైన ప్రణాళిక, పర్యవేక్షణ లోపంతో మత్స్యకారులకు సమస్యలు
- కాంట్రాక్టర్ల ద్వారా చేపల కొనుగోలుకు పదేళ్లలో రూ.900 కోట్ల వ్యయం
- టెండర్లలో అవినీతి, మత్స్యకారులకు నాణ్యత లేని చేప పిల్లల పంపిణీ ఆరోపణలు
- ఉత్పత్తి కేంద్రాలు పునరుద్ధరించి, ట్యాంకులకు మరమ్మతులు చేస్తే ఏటా రూ.70 కోట్లు ఆదా!
- 10 రకాల చేపలను పెంచుకునే చాన్స్

రాష్ట్రంలో చేప పిల్లల ఉత్పత్తికి వీలుగా సహజసిద్ధమైన వనరులు ఉన్నాయి. చెరువులు, రిజర్వాయర్లు, ప్రభుత్వ అధీనంలో భూములు, ట్యాంకులు, ఉత్పత్తి కేంద్రాలు ఉన్నాయి. మత్స్యకారుల సహకార సంఘాలు ఉన్నాయి. కానీ ఈ వ్యవస్థను పూర్తి స్థాయిలో వినియోగించే సమర్థవంతమైన ప్రణాళిక, పర్యవేక్షణ లేకపోవడం మత్స్యకారుల పాలిట శాపంగా మారుతోంది. ఏటా అవసరమైన చేప పిల్లల కోసం పొరుగు రాష్ట్రాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఉండటం, ఇందుకోసం టెండర్ల ఖరారులో జాప్యం, అవినీతి ఆరోపణలు, నాణ్యత లేని లేదా కల్తీ చేప పిల్లల పంపిణీ, సరైన సమయంలో చెరువుల్లోకి పిల్లలను వదలకపోవడం వంటి సమస్యలు మత్స్యకారులను వేధిస్తున్నాయి. రాష్ట్రంలోనే వందల ఎకరాల్లో విస్తరించిన ప్రభుత్వ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు ఉన్నప్పటికీ, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించకుండా పక్క రాష్ట్రాల నుంచి చేప పిల్లలను ఎందుకు కొనుగోలు చేసి పంపిణీ చేస్తున్నారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గత పదేళ్లలో దాదాపు రూ.900 కోట్ల మేరకు ప్రభుత్వ నిధులు కాంట్రాక్టర్ల ద్వారా చేప పిల్లల కొనుగోలుకు వెచి?చంచినట్లు అంచనాలు ఉన్నాయి. అంటే ఏటా సగటున రూ.90 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్న పరిస్థితి ఉంది. ఇలా ఒకవైపు భారీ మొత్తంలో ప్రజాధనం ఖర్చు చేస్తుండగా.. మరోవైపు రాష్ట్రంలోని సొంత ఉత్పత్తి కేంద్రాలు మాత్రం నిరుపయోగంగా ఉండటం చర్చనీయాంశంగా మారింది.

## రైతుల పక్షాన మాట్లాడిన సబితా రెడ్డిపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదు

- రైతుల భూములను ప్రభుత్వ భూములుగా చెప్పడం రైతులను మోసం చేయడమే
- బిఆర్ఎస్ పార్టీ శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి
- బహదూర్ గూడలో రైతులకు సంఘీభావం తెలిపి, భూములను పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



రైతుల పక్షాన మాట్లాడితే సబితా రెడ్డిపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని బిఆర్ఎస్ పార్టీ శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్ గూడ గ్రామంలో ఉన్న రైతుల భూములను ప్రభుత్వ భూములని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడాలని తీవ్రంగా వ్యతిరేకించి రైతులు గ్రామంలో ఆందోళన చెందుతుంటే వారికి సంఘీభావంగా బిఆర్ఎస్ పార్టీ శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొలను ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి వెళ్లి రైతులకు సంఘీభావం తెలిపి అనంతరం రైతులు వారి భూములలో పండించిన పంటలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఏ ఒక్క రైతు కూడా సంతోషంగా లేదు అన్నారు. ప్రజా పాలన ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవరు సంతోషంగా ఉన్నారు. గ్రామాల్లోకి వెళితే తెలుస్తుంది అన్నారు గత 70 ఏళ్లుగా తరతరాల నుంచి వస్తున్న భూమిలో సాగు చేసుకుంటే ఇప్పుడు అది ప్రభుత్వ భూమిని చెప్పి రైతులను తీవ్ర ఆందోళన గురి చేశారు అన్నారు.బహదూర్ గూడ లోని భూముల ప్రభుత్వ భూములు కావు పట్టా భూములే అని మాట్లాడిన మాజీ మంత్రి సబితా రెడ్డిపై, బిఆర్ఎస్ పార్టీ నాయకుల పై అసత్య ఆరోపణలు చేశారన్నారు. బహదూర్గుడాలో సబితా రెడ్డి ఎక్కడ భూములు కొనలేదని అన్నారు.

## బీసీల రాజ్యాధికారమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యం

- జియాగూడ నుండి శంషాబాద్‌కు చేరుకున్న తీన్మార్ మల్లన్న పాదయాత్ర
- తెలంగాణలో మొదలైన బీసీ రాజ్యాధికార పోరు
- కేసీఆర్ పట్టించుకోలేదు.. రేవంత్ పరిష్కరించట్లేదు, మల్లన్న ముందు జిహెచ్ఎంసి కార్మికుల గోడు
- జిహెచ్ఎంసి కార్మికుల శ్రమ దోపిడీపై తీన్మార్ మల్లన్న నిప్పులు.. ఆ ఏజెన్సీల అంతు చూస్తా
- తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



## మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



### ఇందిరా మహిళా శక్తి మిల్లెట్ ఫుడ్ కోర్ట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 18. ప్రజా జ్యోతి:** మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా ఆర్థికంగా స్వావలంబన సాధించి విజయవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. మారేడ్‌పల్లిలో 'ఇందిరా మహిళా శక్తి--చైతన్య మహిళా పొదుపు సంఘం మిల్లెట్ ఫుడ్ కోర్ట్' క్యాంటీన్‌ను స్థానిక నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. క్యాంటీన్ నిర్వాహకురాలు రేణుకను ఎమ్మెల్యే అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి దివంగత ప్రధాని ఇందిరాగాంధీ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంలో భాగంగా మహిళా శక్తి క్యాంటీన్లను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.

# ఎస్‌జీఎఫ్ఐ జోనల్ క్రీడల్లో సంస్కార్ విద్యార్థుల సత్తా

**వివిధ క్రీడల్లో ప్రతిభ, జోనల్ స్థాయికి 23 మంది ఎంపిక**



**మేడ్చల్, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) ఆధ్వర్యంలో దుండిగల్‌లో నిర్వహించిన 70వ మేడ్చల్ జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో సంస్కార్ ఇన్నోవేటివ్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. కోకో, కబడ్డీ, వాలీబాల్ విభాగాల్లో ప్రతిభ కనబరిచి పలు స్థానాలు సాధించడంతో పాటు మొత్తం 23 మంది విద్యార్థులు జోనల్ స్థాయికి ఎంపికయ్యారు. అండర్-17 కోకో బాలుర విభాగంలో సంస్కార్ జట్టు ప్రథమ స్థానం సాధించింది. అండర్-17 వాలీబాల్ బాలుర విభాగంలో 13 మంది, అండర్-14 వాలీబాల్ బాలుర విభాగంలో 8 మంది ప్రథమ స్థానాలు సాధించారు. అండర్-17 కబడ్డీ బాలుర విభాగం-బీలో ద్వితీయ స్థానం దక్కించుకున్నారు. జోనల్ స్థాయికి ఎంపికైన వారిలో అండర్-17 కోకో బాలుర విభాగంలో గణేష్, లక్ష్మణ్ కుమార్, ప్రణీత్ కుమార్, అవినాష్; అండర్-14 కోకో బాలుర విభాగంలో చంద్రశేఖర్, ప్రణవ్; అండర్-14 కోకో బాలికల విభాగంలో రాధిక, దర్శిక; అండర్-17 కోకో బాలికల విభాగంలో మహాలక్ష్మి ఉన్నారు. అండర్-17 వాలీబాల్ బాలుర విభాగంలో మహేష్ కుమార్, యశ్వంత్, వికాస్ నాయక్, అండర్-14 వాలీబాల్ బాలుర విభాగంలో సాత్విక్, అతునో, శ్రీనిత్ రెడ్డి ఎంపికయ్యారు. కబడ్డీ విభాగాల్లో ప్రణీత్ కుమార్, త్రిలోక్ రెడ్డి, సుశాంత్, ఎం. మహాలక్ష్మి, దురంత్ కోచ్, దిగ్గయ్ కోచ్, వర్షిత్ రాజ్, గౌతమి తదితరులు జోనల్ స్థాయికి ఎంపికయ్యారు.

**రెండు నెలల్లో తొమ్మిది బహుమతులు**

ఇటీవల వివిధ క్రీడా పోటీల్లోనూ సంస్కార్ విద్యార్థులు వరుస విజయాలు సాధించారు. మల్లారెడ్డి యంగ్ టైటాన్స్ క్రికెట్ ఛాంపియన్‌షిప్‌లో ప్రథమ స్థానం సాధించి రూ.10 వేల నగదు బహుమతి గెలుచుకున్నారు. హిందూ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన ఇంటర్-స్కూల్ వాలీబాల్ పోటీల్లోనూ సంస్కార్ జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. సీ.ఎం.ఆర్. ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో అండర్-14, అండర్-17 వాలీబాల్ విభాగాల్లోనూ సంస్కార్ జట్లు ప్రథమ స్థానాలు సాధించాయి. దీంతో రెండు నెలల్లో వివిధ క్రీడా పోటీల్లో తొమ్మిది బహుమతులు సాధించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.

**రాష్ట్ర, జాతీయ స్థాయే లక్ష్యం**

విజేతలు, జోనల్ స్థాయికి ఎంపికైన క్రీడాకారులతో పాటు వారి విజయానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు ఏ. నరేంద్ర బాబు, మల్లారెడ్డి, ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల కరస్పాండెంట్ బీరం వెంకటేశ్వర రెడ్డి అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించడం పాఠశాల సమగ్ర విద్యా విధానానికి నిదర్శనమన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల ఆరోగ్యం, సమగ్ర వికాసాన్ని పెంపొందించేందుకు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయుడు ఏ. నరేంద్ర బాబు మాట్లాడుతూ.. గత ఏడాది స్కూల్ గేమ్స్ సౌత్



జోన్ స్థాయి వాలీబాల్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానం సాధించారని తెలిపారు. కబడ్డీలో నరేంద్రనాథ్ అనే విద్యార్థి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. యాజమాన్యం ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల క్రీడా స్ఫూర్తితో జిల్లా, రాష్ట్ర స్థాయిలను దాటి జాతీయ స్థాయిలో రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.

# రైతుల పక్షాన మాట్లాడిన సబితా రెడ్డిపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదు

**రైతుల భూములను ప్రభుత్వ భూములుగా చెప్పడం రైతులను మోసం చేయడమే**

**బిఆర్ఎస్ పార్టీ శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి**

**బహదూర్ గూడలో రైతులకు సంఘీభావం తెలిపి, భూములను పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** రైతుల పక్షాన మాట్లాడితే సబితా రెడ్డిపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని బిఆర్ఎస్ పార్టీ శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్ గూడ గ్రామంలో ఉన్న రైతుల భూములను ప్రభుత్వ భూములని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడాలని తీవ్రంగా వ్యతిరేకించి రైతులు గ్రామంలో ఆందోళన చెందుతుంటే వారికి సంఘీభావంగా బిఆర్ఎస్ పార్టీ శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొలను ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి వెళ్లి రైతులకు సంఘీభావం తెలిపి అనంతరం రైతులు వారి భూములలో పండించిన పంటలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఏ ఒక్క రైతు కూడా సంతోషంగా లేదు అన్నారు. ప్రజా పాలన ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవరు సంతోషంగా ఉన్నారు. గ్రామాల్లోకి వెళితే తెలుస్తుంది అన్నారు గత 70 ఏళ్లుగా తరతరాల నుంచి వస్తున్న భూమిలో సాగు చేసుకుంటే ఇప్పుడు అది ప్రభుత్వ భూమిని చెప్పి రైతులను తీవ్ర ఆందోళన గురి చేశారు అన్నారు.బహదూర్ గూడ లోని భూముల ప్రభుత్వ భూములు కావు పట్టా భూములే అని మాట్లాడిన మాజీ మంత్రి సబితా రెడ్డిపై, బిఆర్ఎస్ పార్టీ నాయకుల పై అసత్య ఆరోపణలు చేశారన్నారు. బహదూర్గుడాలో సబితా రెడ్డి ఎక్కడ భూములు కొనలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ఉన్న ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ లాంటి కాంగ్రెస్ నాయకులు ఎంతో మంది వందల ఎకరాలు బహదూర్ గూడ లోనే భూములు కొనుగోలు చేశారని తెలిపారు. దమ్ముంటే వాళ్ళు కొనుగోలు చేసిన భూములపై విచారణ జరిపి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. రైతుల భూముల జోలికి వస్తే బిఆర్ఎస్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల్ గూడ డివిజన్ అధ్యక్షులు కొనముల శ్రీనివాస్,శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షులు మోహన్ రావు,శంషాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి




రాహులప్ప, జనార్ధన్, ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్,బీసీ సెల్ అధ్యక్షులు అర్జున్, వెంకట్ రెడ్డి, పురంధాములు, రాచముల రమేష్, జగదీష్, గణేష్, రైతులు మాజీ సర్పంచ్ లక్ష్మీ మూడవత్, నరసింహ, శంకర్ నాయక్, హనుమంతు, శ్రీను, రైతులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు..

**ముగ్గురు విద్యుత్ శాఖ సిబ్బంది మృతి..**

**ఇద్దరికి తీవ్ర గాయాలు**

**శంకరపట్నం :** కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గురువారం రాత్రి శంకరపట్నం మండలం తాడికల్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. కారు నిజామాబాద్ నుంచి వరంగల్ వైపు వెళుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా విద్యుత్ శాఖకు చెందిన ఐదుగురు సిబ్బంది కారులో వరంగల్ వైపు బయలుదేరారు. తాడికల్ గ్రామ శివారుకు చేరుకోగానే రహదారి పక్కన ఆగి ఉన్న లారీని కారు వేగంగా వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. ప్రమాద తీవ్రతకు ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు.మృతులను నిజామాబాద్ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న శేఖర్, విశ్వేశ్వరరావు, పర్శిగా పోలీసులు గుర్తించారు. తీవ్రంగా గాయపడిన ప్రవీణ్, మురళిని కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న హుజూరాబాద్ ఏసీపీ మాధవి, సీఐ శ్రీనివాస్, ఎస్సై శేఖర్‌రెడ్డి ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించడంతో పాటు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఏపీ వ్యాప్తంగా డ్రగ్ కంట్రోల్ అధికారుల తనిఖీలు

**అమరావతి :** డ్రగ్ కంట్రోల్ అధికారులు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగగా తనిఖీలు చేసారు. 100 మందుల దుకాణాల్లో తనిఖీలు.. అందులో 55 దుకాణాల్లో నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తిం,చారు,. భారీగా ట్రామాడోల్ ఇంజక్షన్లు స్వాధీనం చేసుకున్నారు. , ఐదుగురు అరెస్ట్ అయ్యారు. జంగారెడ్డిగూడెం మండలం వేగవరంలో పెద్దమొత్తంలో ట్రామాడోల్ వినియోగిస్తున్నట్లు గుర్తించారు.. ఈ ఏడాది శ్రీలక్ష్మి శ్రీనివాస మెడికల్ ఏజెన్సీ 20 వేల ట్రామాడోల్ ఇంజెక్షన్లు కొనుగోలు చేసినట్లు గుర్తించారు. గుట్టుచప్పుడు కాకుండా దాచిపెట్టిన 7,550 ట్రామాడెక్స్ ఇంజక్షన్లు స్వాధీనం చేసుకుననారు. ట్రామాడెక్స్ ఇంక్షన్లను జంగారెడ్డిగూడెం, మేద్యానపు వరిగూడెం, వేగవరం, కుక్కునూరు తదితర ప్రాంతాల్లోని దుకాణాలు, వ్యక్తులకు సరఫరా చేసినట్లు గుర్తించారు. నకిలీ బిల్లులతో 5,200 ట్రామెక్ ఇంజక్షను డి.రూపా పెడ్డింటి మెడికల్ ఏజన్సీ కొనుగోలు చేసింది. 3,930 ఇంజెక్షన్లను తెలంగాణలోని ఓ మందుల దుకాణానికి విక్రయించినట్లు బిల్లులు డి.రూపా పెడ్డింటి మెడికల్ ఏజన్సీ చూపించింది. ఆ లావాదేవీలన్నీ నకిలీవని తెలంగాణ అధికారులు నిర్ధారించారు. శ్రీ లక్ష్మి శ్రీనివాస మెడికల్ ఏజెన్సీ, డి.రూప పెడ్డింటి మెడికల్ ఏజెన్సీల లైసెన్సులు రద్దుకు చర్యలు ప్రారంభించారు.

## ఏసీబీకి చిక్కిన కీసర సీఐ, ఎస్ఐ.. స్థానికుల సంబరాలు

**మేడ్చల్ మల్కాజిగిరి** కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఏసీబీ ట్రాప్ తో సీఐ ఆంజనేయులు, ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి పట్టుబడటం హాట్ టాపిక్గా మారింది. లంచం తీసుకున్న కేసులో సీఐ, ఎస్ఐలను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. అయితే సీఐ, ఎస్ఐ పట్టుబడటంతో స్థానికుల సంబరాలు చేసుకున్నారు. కీసర, బోగారం గ్రామాల వారు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకుని బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. పలు కేసుల్లో లంచం ఇవ్వాలంటూ వేధించారని స్థానికులు ఆరోపించారు.

## నరసరావుపేటలో మసాజ్ సెంటర్పై పోలీసుల ఆకస్మిక దాడి

**నరసరావుపేట :** నరసరావుపేటలో మసాజ్ సెంటర్పై పోలీసులు ఆకస్మిక దాడి చేసారు. ఓ వ్యక్తి, ముగ్గురు మహిళల ను అదుపులోకి తీసుకున్నారు. మసాజ్ సెంటర్లో జరుగుతున్న కార్యకలాపాల వెనుక సూత్ర దారులు ఎవరు..? పలువురు వ్యక్తులు అండదండలతో పోలీసులకు సైతం మామూళ్లు అందిస్తున్న ప్రధాన సూత్రధారి అని ఆరోపణలు వచ్చాయి. మసాజ్ సెంటర్ల నిర్వహణ పై పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు. ఘటన పై నరసరావుపేటలో హాట్ టాపిక్

# వార్డుల అభివృద్ధికి పెద్దపీట

**ప్రజల అవసరాల మేరకు అభివృద్ధి**

**ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**రూ.52 లక్షలతో 11వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం**



**చేవెళ్ల, సెప్టెంబరు 18(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలో వార్డుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా 11వ వార్డులో రూ.52 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. నగర అభివృద్ధి నిధుల నుంచి మంజూరైన రూ.52 లక్షలతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి..!

**వినాయకుని వద్ద అంబేద్కర్ యూత్ సభ్యులు అన్నదానం**



నందిగామ, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):నందిగామ మండలం రంగాపురం గ్రామంలో అంబేద్కర్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని వేడుకున్నట్లు అంబేద్కర్ యూత్ సభ్యులు తెలిపారు. విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. విఘ్నాలు తొలగించి విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్మూర్ సాయికుమార్, పవన్ కుమార్, నరసింహ, రాఘవేందర్, మహేందర్, విజయ్, నరసింహ, చంద్రయ్య, నాయకులు నవపేట రవీందర్ గౌడ్, బసవయ్య, రామచంద్రయ్య, దర్శన్ గౌడ్, అంజయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రెండు అక్రమ క్లినిక్ లు సీజ్.!

**హఫీజ్‌పేట్, నార్సింగిలో ఆకస్మిక తనిఖీలు**

**నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు: డీఎంహెచ్ఓ**






**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి:** జిల్లాలో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవన్న డాక్టర్ స్వర్ణకుమారి. రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ఓ ఆదేశాల మేరకు, బృందాలుగా ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా అక్రమ క్లినిక్లపై ఆకస్మిక తనిఖీలు ముమ్మరం చేశారు. శుక్రవారం డిఈఎంఓ గంగాసాని మంజుల, శ్రీనివాస్ బృందం ఆధ్వర్యంలో చేపట్టిన ఆకస్మిక తనిఖీలలో, హఫీజ్‌పేట్ లోని రియా క్లినిక్ డయాగ్నొస్టిక్ సెంటర్లో డాక్టర్ మహిపాల్ అనే వ్యక్తి అనుమతులు లేకుండా అన్ని రకాల రక్త పరీక్షలు చేసినందుకు సీట్ చేశారు. మరొకటి నార్సింగిలోని ప్రియదర్శిని క్లినిక్ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్నందుకు, డాక్టర్ శ్రీదేవి బృందం, ఈ యొక్క క్లినిక్లను సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డా. స్వర్ణకుమారి మాట్లాడుతూ..."జిల్లాలో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అక్రమ క్లినిక్ లు, అక్రమ ల్యాబ్ లపై తనిఖీలు కొనసాగుతాయి" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయకుని నవరాత్రుల్లో ఘనంగా కుంకుమ పూజ

**ఈ కార్యక్రమములో మిరియాల ప్రీతం దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**దీప్తి శ్రీనగర్ డివిజన్ పరిధిలోని ఫ్రెండ్స్ కాలనీ దేవి హోమ్స్ ఖ్యాతి ప్రాంగణంలో వినాయకుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రత్యేక కుంకుమ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ సతీమణి యామిని దివ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వినాయక స్వామివారిని దర్శించుకుని కుటుంబ సభ్యులతో పాటు కాలనీ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి,శ్రేయస్సు కలగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా మహిళలు, అసోసియేషన్ ప్రెసెంట్,కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్సాహంగా సాగింది.

# అల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలో ఫ్రెండ్స్ గ్రూప్ అద్వర్యంలో ధి సుధీర్ ఫౌండేషన్ వారి విద్యార్థుల భోజన నిమిత్తం నిత్యవస సరుకులు పంపిణీ చేసిన జిల్లా గణేష్ నేత.



ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ది సుదీర్ ఫౌండేషన్ ఫౌండర్ రాజీవ్ ఆధ్వర్యంలో సుమారు 120 మంది విద్యార్థులకు విద్యతోపాటు హాస్టల్ సదుపాయం ఇవ్వడం జరుగుతుంది ఇక్కడ వచేపిల్లలు తల్లిదండ్రులు లేనివారు ఒంటరి మహిళల ఎటువంటి ఆర్థిక స్తోమత లేని అనాధ పిల్లలకు విద్య హాస్టల్ వసతి బోజనాలకు చాలా ఖర్చు అవుతుందని వీరి అందరిని అద్దె హాస్టళ్లలో చదివిజేచడం వల్ల చాల ఆర్థిక భారం పడుతుందని కనీసం భోజనాలు కూడా సరియైన సమయానికి ఇవ్వలేని పరిస్థితి ఉందని వివిధ సోషల్ మీడియా ద్వారా మా మితులు ఫ్రెండ్సే గ్రూప్ సభ్యులు తెలుసుకొని మాకు తోచిన సహాయంగా నిత్యావసర సరుకులు ఫౌండేషన్ వారికి అందించి పిల్లల యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది ఇదేవిదంగా ఎవరైనా సహాయం చేయదలిచిన వారు ఫౌండర్ రాజీవ్ 9959123029 గలా నబర్కు సంప్రదించాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు సూరిబాబు ఆనంద్ రమేష్ సంగారెడ్డి లక్ష్మన్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అనాథ విద్యార్థుల కోసం ఫ్రెండ్స్ గ్రూప్ చేయూత.. సుధీర్ ఫౌండేషన్‌కు నిత్యావసర సరుకుల పంపిణీ

120 మంది విద్యార్థుల భోజన అవసరాలకు జిల్లా గణేష్ నేత ఆధ్వర్యంలో సహాయం



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి )** అల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలో ఫ్రెండ్స్ గ్రూప్ అద్వర్యంలో ధి సుధీర్ ఫౌండేషన్ వారి విద్యార్థుల భోజన నిమిత్తం నిత్యవస సరుకులు పంపిణీ చేసిన జిల్లా గణేష్ నేత. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ది సుదీర్ ఫౌండేషన్ ఫౌండర్ రాజీవ్ ఆధ్వర్యంలో సుమారు 120 మంది విద్యార్థులకు విద్యతోపాటు హాస్టల్ సదుపాయం ఇవ్వడం జరుగుతుంది ఇక్కడ వచేపిల్లలు తల్లిదండ్రులు లేనివారు ఒంటరి మహిళల ఎటువంటి ఆర్థిక స్తోమత లేని అనాధ పిల్లలకు విద్య హాస్టల్ వసతి బోజనాలకు చాలా ఖర్చు అవుతుందని వీరి అందరిని అద్దె హాస్టళ్లలో చదివిజేచడం వల్ల చాల ఆర్థిక భారం పడుతుందని కనీసం భోజనాలు కూడా సరియైన సమయానికి ఇవ్వలేని పరిస్థితి ఉందని వివిధ సోషల్ మీడియా ద్వారా మా మితులు ఫ్రెండ్సే గ్రూప్ సభ్యులు తెలుసుకొని మాకు తోచిన సహాయంగా నిత్యావసర సరుకులు ఫౌండేషన్ వారికి అందించి పిల్లల యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది ఇదేవిదంగా ఎవరైనా సహాయం చేయదలిచిన వారు ఫౌండర్ రాజీవ్ ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు సూరిబాబు ఆనంద్ రమేష్ సంగారెడ్డి లక్ష్మన్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారం సర్కిల్లో పలు గణనాథులను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ గాజులరామారం సర్కిల్ పరిధిలోని హొక్షిత్ ఎంక్లేవ్-1, 2 కాలనీలలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు రెండు కాలనీలలోని గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లికూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ కూడా పాల్గొన్నారు. అనంతరం వినాయక మండపాల నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మరియు శ్రీనివాస్ గౌడ్ శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు బుచ్చిరెడ్డి తో పాటు లక్ష్మీ నారాయణ రెడ్డి, యం సాగర్ మరియు కాలనీల సభ్యులు గోపాల్ రెడ్డి, శివ, శ్రీకాంత్ రెడ్డి, సూరపు రాజు, కిరణ్, వేణు రాజులతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి )** కూకట్ పల్లి హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో బజరంగ్ వినాయక భక్త బృందం వారిచే ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్న సమారాధన కార్యక్రమం అదేవిధంగా రక్తదాన శివరం నిర్వహించారు, కార్యక్రమంలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు, ఈ కార్యక్రమానికి బజరంగ్ వినాయక భక్తబృందం సభ్యుల ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియపై ఉప్పల్, హబ్సిగూడ ప్రాంతాల్లో సీఈఓ పర్యటన



**ఉప్పల్,సెప్టెంబర్ 18,ప్రజా జ్యోతి :** ఎస్ఐఆర్ (సర్ ) ప్రక్రియలో భాగంగా సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి ఉప్పల్, హబ్సిగూడ ప్రాంతాల్లో పర్యటించి ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లు, క్షేత్రస్థాయి కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. ఈ పర్యటనలో ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా, ఐఏఎస్ అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆనంద్ తహసీల్దార్ ఫూల్‌సింగ్, ఏ ఈ ఆర్ ఓ, స్వప్న తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు ఎస్ఐఆర్ ప్రక్రియలో చేపడుతున్న కార్యక్రమాలు, క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, ఓటర్ల వివరాల పరిశీలన తదితర అంశాలను సీఈఓకు వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు అవసరమైన సమాచారం సహకారం అందించాలని సీఈఓ అధికారులకు సూచించారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన చామకూర మహేందర్ రెడ్డి



**కాప్రా జవహర్ నగర్ సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ జవహర్ నగర్ చంద్రపురి డివిజన్ వెంకటేశ్వరరావు కాలనీలో గల ఉప్పలమ్మ దేవాలయం వద్ద నెలకొల్పిన గణనాథుని బిఆర్ఎస్ ఇంచార్జి చామకూర మహేందర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విఘ్నేశ్వరుని భక్తితో కొలిస్తే సకల శుభాలు కలుగుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ తొలి మేయర్ మేకల కావ్య, కొండల్ ముదిరాజ్, రెడ్డి శెట్టి మహేష్ గుప్తా, బండ కింద ప్రసాద్ గౌడ్, సుధాకర్ చారి, జలంధర్, కాసిం, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**తలకొండపల్లి సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని ఖానాపూర్ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుగ్గాపురం అనిత శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులతో పేద ప్రజలకు మరింత పారదర్శకంగా రేషన్ సరుకులు అందుతాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు అందేలా చూస్తామని తెలిపారు. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు త్వరలోనే వారికి కూడా కార్డులు మంజూరు అవుతాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరే విధంగా గ్రామ పంచాయతీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపాల్ నాయక్,వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్,గ్రామ నాయకులు,లబ్ధిదారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ వినాయక నిమజ్జనోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీరప్పగడ్డ డివిజన్ అధ్యక్షులు శ్రీ ఆకిటి ఆగంరెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్ 18,ప్రజా జ్యోతి :**వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని నిన్న బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో గణేశ్ నిమజ్జనోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో బీరప్పగడ్డ డివిజన్ అధ్యక్షులు ఆకిటి ఆగంరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు.సీతారామ కాలనీ శ్రీ సాయి సాత్విక్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిమజ్జన వేడుకల్లో ఆగంరెడ్డ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కళ్యాణ్ పురి: అశోక్ ఆధ్వర్యంలో జరిగిన వినాయక నిమజ్జనోత్సవ వేడుకల్లోనూ వారు ముఖ్య అతిథిగా పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలకు, యువతకు భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో స్థానిక యువకులు, నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# చందానగర్‌లో రూ 2.66 లక్షల గంజాయి పట్టివేత..

5.3 కేజీల గంజాయి స్వాధీనం సిఐ సూర కృష్ణ



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి చందనగర్‌లో గంజాయి అమ్మకాలు జరుగు తున్నాయనే సమాచారం మేరకు సైబరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సూర కృష్ణ సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇద్దరు ఏపీకి చెందిన ఇద్దరూ వ్యక్తుల వద్ద 5.3 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న గంజాయి విలువ రూ. 2.66 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు. ఈ కేసులో భీమవరానికి చెందిన కునిశెట్టి నాగరాజు(20), కృష్ణా జిల్లాకు చెందిన ఎలికే రాజేష్(22)లను అరెస్టు చేశారు. నిందితులను, గంజాయిని షేర్‌లింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు సీఐ సూర కృష్ణ తెలిపారు.

# గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి సంతోషంగా ఉండాలి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్ సర్కిల్లోని పలు గణేష్ మండపాలను సందర్శించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

గణనాథునికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజలు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. దరాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో శంషాబాద్ సర్కిల్ లో కొలువై ఉన్న పలు గణేష్ మండపాలను సందర్శించారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని, శంషాబాద్ ఆర్బి నగర్, మధురా నగర్, వివేకానంద కాలనీ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలకు ఆయన స్వయంగా వెళ్లి స్వామివారిని దర్శించుకుని విఘ్నేశ్వరునికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని పేర్కొన్నారు. ప్రజలందరికీ ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు మెండుగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను, యువకులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉత్సవ సమితి నిర్వాహకులు, కాలనీవాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ - సేవా సంకల్ప్ అభియాన్ 2026 కార్యక్రమం

శేరిలింగంపల్లి అసెంబ్లీ హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** దేశ ప్రగతి కోసం,రేపటి తరాల ఉజ్వల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న, మన ప్రియతమ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 76వ పుట్టినరోజు సందర్భంగా,హఫీజ్ పేట్ డివిజన్, ఆల్విన్ కాలనీ క్రాస్ రోడ్డులోని వినాయక మండపం వద్ద,ఆశీర్వాద జ్యోతులు వెలిగించి,ప్రధాని నరేంద్ర మోదీ సంపూర్ణ ఆయురారోగ్యాలతో,శతాయుష్షుగా వర్ధిల్లాలని అని,దేశ సేవలో వారు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, ఆ దేవదేవుని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు మూల అనిల్ గౌడ్,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు సజ్జ కోటేశ్వర రావు,శ్రీధర్ రావు,బీజేపీ సీనియర్ నాయకులు పృథ్వీ కాంత్ గౌడ్,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్, బీజేపీ నాయకులు నందు,కిరణ్,దయానంద్, గిరి,శ్రీనివాస్ రాజు, సుబ్రమణ్యం,ఇతరులు పాల్గొన్నారు.

# కాప్రా చెరువులో ఘనంగా శ్రీ లక్ష్మీ టెక్స్టైల్స్ గణనాథుని నిమజ్జనం

సాంప్రదాయ దుస్తులతో మంగళ హారతులు భాజ భజంత్రీలతో ఊరేగింపు



**ఉప్పల్, సెప్టెంబర్18,ప్రజాజ్యోతి :**నాగార్జున నగర్ కాలనీ లోని విజయలక్ష్మి టెక్స్టైల్స్ వారి గణనాథుని నిమజ్జనం కార్యక్రమం వారు సాంప్రదాయ పద్ధతిలో సుమారు 200 మంది మహిళలు కేరళ సాంప్రదాయ వస్త్రాలను ధరించి మంగళహారతులతో భాజా భజంత్రీల తో ఊరేగింపుగా కాప్రా చెరువువద్దకు నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు వారి గణనాధుని ఊరేగింపు కార్యక్రమంలో కుషాయిగూడ సర్కిల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి ఎస్సై వెంకన్న ప్రత్యేక పూజలు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు అదేవిధంగా ప్రతి ఒక్క కాలనీలలో కూడా ఇలా మన సాంప్రదాయ పద్ధతిలో త్రినాధుని ఊరేగింపు నిర్వహించాలని వారు ప్రజలకు సందేశాన్ని ఇచ్చారు అదేవిధంగా సాంప్రదాయ పద్ధతిలో గణనాధుని నిమజ్జనం నిర్వహించినందుకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ నియోజకవర్గం కో"కన్వీనర్ రేగళ్ల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వాహకులు మమతా సురేష్లను శాలువతో ప్రత్యేకంగా కాప్రా చెరువు ఉత్సవ సమితి స్టేజి వద్ద సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవరం శైలజ వెంకటరెడ్డి, ధరణి హాస్పిటల్ అధినేత శ్రీలక్ష్మి శ్రీకర్, శ్రీకాంత్ , భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు కమల్ పంత్, పవన్ కుమార్ అపీనాయి,రాజువంశరాజ్ సురేష్ నాయక్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# సేవా చేతులకు సత్కారం.. ప్రాణాలు కాపాడిన రక్తదాతలకు గౌరవం

## భారత్ రక్తదాన్ సేవా మిషన్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవా పురస్కారాలు





**అబ్దుల్లాపూర్ మెట్టు, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర సమయంలో ఒక్క యూనిట్ రక్తం ఒక నిండు ప్రాణాన్ని నిలబెట్టగలదని మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ వ్యవస్థాపక చైర్మన్, భారత్ రక్తదాన్ సేవా మిషన్ అసోసియేషన్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు డాక్టర్ కురుమేటి నవీన్ అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో రక్తదానాన్ని మహా యజ్ఞంలా విస్తరించాలనే లక్ష్యంతో రక్తదాతలు, సామాజిక సేవకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి భారత్ రక్తదాన్ సేవా మిషన్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని పీఎస్ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఉదయం 9 గంటలకు 'ఉత్తమ సేవా పురస్కారాలు--2026' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రక్తదానం, సామాజిక సేవా రంగాల్లో విశేషంగా సేవలందిస్తున్న వారిని ప్రముఖుల చేతుల మీదుగా సత్కరించనున్నట్లు తెలిపారు.

**ఒక్కసారి రక్తదానం.. ఒక జీవితానికి భరోసా**

ఈ సందర్భంగా డాక్టర్ కురుమేటి నవీన్ మాట్లాడుతూ.. తాను గత తొమ్మిదేళ్లుగా రక్తదానం చేస్తున్నానని తెలిపారు. ఒక సందర్భంలో అత్యవసరంగా రక్తం అవసరమైన సమయంలో రక్తదాత కోసం ఎంతగానో ప్రయత్నించినా అందుబాటులోకి రాకపోవడంతో ఎదురైన ఇబ్బందులు తనను రక్తదాన సేవా కార్యక్రమాల వైపు మరింతగా నడిపించాయని చెప్పారు. ప్రస్తుతం భారత్ రక్తదాన్ సేవా మిషన్ ద్వారా అనేక మంది రక్తదాతలు పరిచయం కావడంతో అవసరమైన వారికి సకాలంలో రక్తాన్ని అందించే అవకాశం కలుగుతోందన్నారు. 'ఒక ముద్ద అన్నం ఒక పూట ఆకలిని తీర్చవచ్చు.. కానీ ఒక్కసారి చేసే రక్తదానం ఒక మనిషి జీవితాన్నే నిలబెట్టగలదు. అందుకే ప్రచారం కోసం కాదు.. ప్రాణం కోసం రక్తదానం చేయాలి' అని పిలుపునిచ్చారు.

**సేవా శక్తికి వరదలే నిదర్శనం**

2024లో తమ ప్రాంతంలో సంభవించిన వరదల సమయంలో సుమారు 20 ఫౌండేషన్లు ఒక బృందంగా ఏర్పడి ఒక్కొక్కరు రూ.5 వేల చొప్పున సమీకరించి మూడు నుంచి నాలుగు వేల కుటుంబాలకు సహాయం అందించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కొద్దిమంది సేవాభావులు, కొన్ని సంస్థలు కలిసి ఇంత పెద్ద స్థాయిలో సేవ చేయగలిగితే.. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని వేలాది మంది రక్తదాతలు, సామాజిక సేవకులు ఒకే వేదికపైకి వచ్చి పనిచేస్తే మరెంతో మందికి సేవ చేసే అవకాశం ఉంటుందని అన్నారు.

**సేవ చేసిన చేతులకు సత్కారం**

సమాజం కోసం తమ అమూల్యమైన సమయాన్ని కేటాయిస్తున్న ప్రతి సేవకుడు ఆదర్శప్రాయుడేనని నవీన్ అన్నారు. సేవ చేసిన వారిని సత్కరించడం కేవలం గౌరవం కోసం కాదని, భవిష్యత్తులో మరింత సేవ చేయడానికి ఇచ్చే ప్రోత్సాహమని పేర్కొన్నారు.'సమాజం కోసం ఒక అడుగు వేసిన ప్రతి సేవకుడిని గౌరవించి.. అతను భవిష్యత్తులో మరో వంద అడుగులు ముందుకు వేసేలా ప్రేరణ కల్పించడమే మా లక్ష్యం. సేవ చేసిన చేతులకు సత్కారం.. ప్రాణాలు కాపాడిన రక్తదాతలకు గౌరవం.. ఇదే మా నినాదం' అని తెలిపారు.

**సేవకు గుర్తింపుగా డాక్టరేట్**

తాను రక్తదానంతో పాటు అనాథలు, వృద్ధులు, వితంతువులకు సేవలు అందిస్తూ వారిలో తన తల్లిదండ్రులను చూసుకుంటున్నానని నవీన్ తెలిపారు. తన సేవలను గుర్తించిన



చెన్నైకి చెందిన ప్రముఖ సంస్థ డాక్టరేట్‌ను అందజేసిందన్నారు. జనయిత్రి ఫౌండేషన్ వార్షికోత్సవంలో 'సేవారత్న' పురస్కారం, ప్రశంసాపత్రాన్ని ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్.పి. పట్నాయక్ చేతుల మీదుగా అందుకున్నట్లు తెలిపారు.

రక్తదాతలను, సామాజిక సేవకులను ప్రోత్సహించడంతో పాటు సమాజంలో రక్తదానం పట్ల మరింత అవగాహన కల్పించేందుకు 'ఉత్తమ సేవా పురస్కారాలు--2026' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరూ రక్తదానం విలువను తెలుసుకుని, రక్తదాన కార్యక్రమాన్ని మహా యజ్ఞంలా ముందుకు తీసుకెళ్లేందుకు సహకరించాలని కోరారు.

# బీసీల రాజ్యాధికారమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యం

జియాగూడ నుండి శంషాబాద్‌కు చేరుకున్న తీన్మార్ మల్లన్న పాదయాత్ర

తెలంగాణలో మొదలైన బీసీ రాజ్యాధికార పోరు

కేసీఆర్ పట్టించుకోలేదు.. రేవంత్ పరిష్కరించట్లేదు, మల్లన్న ముందు జిహెచ్ఎంసి కార్మికుల గోడు

జిహెచ్ఎంసి కార్మికుల శ్రమ దోపిడీపై తీన్మార్ మల్లన్న నిప్పులు.. ఆ ఏజెన్సీల అంతు చూస్తా

తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** బీసీల రాజ్యాధికారమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యం అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పేర్కొన్నారు.బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార యాత్ర రెండో రోజు విజయవంతంగా ముగిసింది. శుక్రవారం ఉదయం ఈ పాదయాత్ర జియాగూడ నుంచి ప్రారంభమై శంషాబాద్ లో ముగిసింది. జియాగూడ నుంచి మొదలైన ఈ యాత్ర ఆరాంఘర్, గగన్‌పహాడ్ మీదుగా శంషాబాద్ వరకు కొనసాగించారు. రెండో రోజు పాదయాత్రలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తీన్మార్ మల్లన్నతో కలిసి అడుగులు వేస్తూ ఆయనకు మద్దతుగా నినాదాలు చేస్తూ యాత్రకు సంఘీభావం ప్రకటించారు. పాదయాత్ర పొడవునా రోడ్డు పక్కన ఉన్న చిరు వ్యాపారస్తులను స్థానిక ప్రజలను మల్లన్న ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. బీసీల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం యొక్క ఆవశ్యకతను వారికి వివరిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ పాదయాత్రలో భాగంగా జిహెచ్ఎంసి కార్మికులు తీన్మార్ మల్లన్నను కలిసి తమ ఆవేదనను పంచుకున్నారు. ప్రస్తుతం ఉన్న ఏజెన్సీ వ్యవస్థల వల్ల తమ శ్రమ దోపిడీకి గురవుతోందని, రాత్రింబగళ్లు కష్టపడుతున్నా పనికి తగిన వేతనం అందడం లేదని మల్లన్న ఎదుట కన్నీరు పెట్టారు. తక్షణమే ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి, తమను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం కానీ, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కానీ తమ సమస్యలను పట్టించుకోవడం లేదని కార్మికులు వాపోయారు.కార్మికుల కష్టాలను విన్న తీన్మార్ మల్లన్న వారి పక్షాన నిలబడుతానని,ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయించే పూచి తనదని వారికి పూర్తి భరోసా ఇచ్చారు.మీ శ్రమను దోచుకుంటున్న ఏజెన్సీ వ్యవస్థ రద్దు అయ్యే వరకు మీ



తరఫున నేను పోరాడుతాను, మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను అని మల్లన్న కార్మికులకు హామీ ఇచ్చారు.

# శిష్యుడి విజయమే....గురువుకు అతిపెద్ద గౌరవం : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి )** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని "తెలంగాణ గుర్తింపు పొందిన అఫడబుల్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రాపసా) గ్రేటర్ కుత్బుల్లాపూర్ ఆధ్వర్యంలో గురు సన్మాన్ పురస్కార్ 2026 కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. గాజులరామారం లోని పద్మావతి కన్వెన్షన్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపీ వివేకానంద హాజరయ్యారు. కుత్బుల్లాపూర్ లోని ప్రయివేట్ పాఠశాలలో పనిచేస్తున్న 150 మంది ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆయన సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుతూ, క్రమశిక్షణతో కూడిన బంగారు భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలా కృషి అభినందనీయమని, శిష్యుడి విజయమే గురువుకు అతిపెద్ద గౌరవమని,అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ, ఉపాధ్యాయునీయులు గా అవార్డులు పొందిన ఉపాధ్యాయులపై విద్యార్థులను సన్మార్గంలో తీర్చిదిద్దే బాధ్యత నేటి నుండి రెట్టింపు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కే రామేశ్వర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, బిరు ఆంజనేయులు, ట్రపసా గ్రేటర్ కుత్బుల్లాపూర్ చైర్మన్ కోలా వెంకటేష్ ముదిరాజ్, అధ్యక్షులు వినోద్ జాదవ్, ప్రధాన కార్యదర్శి దయాకర్, కోశాధికారి శ్రీశైలం, ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, సిహెచ్ నరసింహులు, నరసింహులు గౌడ్, శ్యాం, ఆంజనేయులు, వివిధ పాఠశాలలకు చెందిన కరస్పాండెంట్ , పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, పలువురు నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కొలన్ హనుమంత్ రెడ్డి మాతృమూర్తి దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన నర్సారెడ్డి భూపతిరెడ్డి



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి మాతృమూర్తి కొలన్ సులోచనమ్మ దశదినకర్మ సందర్భంగా నివాళులు అర్పించిన మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ కార్యక్రమంలో బౌరంపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్కల విజయ్ గౌడ్,దూలపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ కుమార్ గౌడ్, ప్రగతినగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి, జగద్గిరిగుట్ట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు హైమావతి రెడ్డి,పద్మనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం రాజేందర్ రెడ్డి, సుభాష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగిరెడ్డి,గణేష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇరుగు రాధాకృష్ణ,మహిళా కాంగ్రెస్ నాయకురాలు కడియాల ఇందిరా,సీనియర్ కాంగ్రెస్ నాయకులు దమ్మని శ్రవణ్ కుమార్, రషీద్ భాయ్, నరేందర్ రెడ్డి, తంగా లక్ష్మా రెడ్డి, సాల్మన్ రాజ్, దాసరి మహేష్, బత్తుల చిరంజీవి,చింతకింది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోపనపల్లిలో పక్కకు ఒరిగిన నాలుగంతస్తుల భవనం

## అంజయ్యనగర్ ఘటన మరువకముందే మరో కలకలం

## అక్రమ నిర్మాణాలపై చర్యలకు స్థానికుల డిమాండ్



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** కొండాపూర్ అంజయ్యనగర్‌లో భవనం కూలిన ఘటన మరువకముందే గోపనపల్లిలో మరో నిర్మాణం ప్రమాదకరంగా ఒకవైపునకు ఒరిగింది. ఎన్టీఆర్ నగర్‌లో కేవలం 30 నుంచి 40 గజాల స్థలంలో నిర్మించిన నాలుగంతస్తుల భవనం ఒరిగిపోవడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు.నిబంధనలకు విరుద్ధంగా ఇరుకైన స్థలాల్లో బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టడం వల్లే ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు.భవనం మరింతగా ఒరిగితే పక్కనే ఉన్న ఇళ్లకు, ప్రజలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో ఇలాంటి అక్రమ నిర్మాణాలపై అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఘటనపై సీఎంసీ అధికారులు పరిశీలించి, నిర్మాణ అనుమతులు, నిబంధనల అమలును పరిశీలించనున్నట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన తర్వాత కాకుండా ముందే ప్రమాదకర నిర్మాణాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ప్రత్యేక చొరవతో పనులు ప్రారంభం





**ఉప్పల్,సెప్టెంబర్ 18,ప్రజా జ్యోతి:**శారదానగర్ ఏడిఆర్ఎం గల్లీ నుండి ఓల్డ్ రామంతాపూర్ వరకు కొత్తగా బీటీ రోడ్ వేసి దాదాపుగా 6నెలలు అవుతుంది ,రోడ్డు మధ్యలో మ్యాన్ హోల్స్ ,రోడ్డు కి సమానముగా లేకపోవటం వలన గుంతలుగా ఏర్పడి చాల ప్రమాదాలు జరిగాయి వాహనదారులు ఇబ్బందికి గురిఅవుతున్నారు,ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో రైసింగ్ ఆఫ్ మ్యాన్ హోల్ పనులను ప్రారంభించారు జిహెచ్ఎంసీ ఏఈ శ్వేతాశ్రీ తో కలిసి పనులను పరిశీలించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంథం నాగేశ్వరరావు దయాకర్ రెడ్డి ,కిట్టు ,గణేష్ యాదవ్ ,పాండు ,రాఖి తదితరులు పాల్గొన్నారు ....

# ఆరోగ్య సంరక్షణ నైపుణ్యం కోసం ఎస్.ఎన్ హెల్త్‌కేర్ సొల్యూషన్ గుర్తింపు

**హైదరాబాద్ (ప్రజాజ్యోతి)** బీపీఎల్ గ్రూప్‌లో 50 సంవత్సరాల గొప్ప వారసత్వం కలిగిన భారతదేశంలోని ప్రముఖ వైద్య పరికరాల బ్రాండ్ అయిన బీపీఎల్ మెడికల్ టెక్నాలజీస్, బీపీఎల్ ఎలివేట్ 2026 క్రింద ఎస్. ఎన్ హెల్త్‌కేర్ సొల్యూషన్స్‌ని గుర్తించింది, ఇది ఆరోగ్య సంరక్షణ మరియు డెలివరీ, కస్టమర్ మార్కెట్ సంబంధాలకు వారి సహకారం కోసం చానెల్ భాగస్వాములను జరుపుకునే వార్షిక గుర్తింపు వేదిక. 'రైజ్ టుగెదర్' అనే థీమ్‌తో రూపొందించబడిన ఈ చొరవ బలమైన స్థానిక నైపుణ్యం మరియు ఆరోగ్య సంరక్షణ సంస్థలకు మద్దతు ఇవ్వడానికి నిబద్ధతతో భాగస్వాములను గుర్తిస్తుంది. కర్నూలు కేంద్రంగా, ఎస్.ఎన్ హెల్త్‌కేర్ సొల్యూషన్స్ ప్రొప్రైటర్ ఏ. రాఘవేంద్ర శర్మ నేతృత్వంలో, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా హోల్డర్, 15 సంవత్సరాలకు పైగా పరిశ్రమ అనుభవం ఉంది. కర్నూలు, అనంతపురం, కడప మరియు చిత్తూరు జిల్లాలను కవర్ చేస్తూ రాయలసీమ ప్రాంతం అంతటా కంపెనీ ఉనికిని అభివృద్ధి చేసింది. సంస్థ విక్రయాలు మరియు ప్రాంతీయ కార్యకలాపాలను నిర్వహించే నలుగురు సభ్యుల బృందాన్ని కలిగి ఉంది. దీని బృందంలో ఫైరోజ్, రాఘవేంద్ర శర్మ, హరి కుమార్ మరియు ఉదయ్ కిషోర్ ఉన్నారు, వారి వారి పాత్రలలో ఐదు నుండి 10 సంవత్సరాల కంటే ఎక్కువ అనుభవం ఉంది.

# గణేష్ సురక్ష సంకల్పం--2026 కార్యక్రమం లో భాగంగా వివిధ గణేష్ మండపాల వద్ద రోడ్డు భద్రత ట్రాఫిక్ అవగాహన

**ఉప్పల్ సెప్టెంబర్ 17,ప్రజా జ్యోతి** :గణేష్ సురక్ష సంకల్పం 2026 కార్యక్రమంలో భాగంగా వివిధ గణేష్ వంటపాల వద్ద రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా భక్తులు, కాలనీ వాసులు, మండప నిర్వాహకులు సహచరి అభ్యర్థులకు క్రింది అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది:ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించడం.లేన్ క్రమశిక్షణ పాటించడం మరియు సురక్షితంగా వాహనాలు నడపడం.ట్రాఫిక్ సిగ్నల్స్ రహదారి నిబంధనలను విధిగా పాటించడం.రాంగ్ సైడ్/వ్యతిరేక దిశలో వాహనాలు నడపకుండా ఉండడం.మద్యం సేవించి వాహనం నడపడం మరియు డ్రైవింగ్ సమయంలో సెల్ఫోన్ వినియోగించడం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన.ప్రమాదాలను ముందుగానే అంచనా వేసి తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వాహనం నడిపే డిఫెన్సివ్ డ్రైవింగ్ ప్రాముఖ్యతను వివరించడం.వివిధ గణేష్ మండపాల్లో అధికారుల పాల్గొనడం

1) ఎం ఎఫ్ సి కాలనీ గణేష్ మండపం:లక్ష్మి, డీసీపీ , రోడ్ సేఫ్టీ; సంపత్, ఏసీపీ , ఉప్పల్ ట్రాఫిక్; ప్రదీప్, ఇన్స్పెక్టర్, రోడ్ సేఫ్టీ; ఎస్ ఐ మైబెల్లి ఎస్ ఐ జగన్లు ఎన్ ఎఫ్ సి



కాలనీలోని గణేష్ మండపాన్ని సందర్శించి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

2) సౌత్ స్వరూప్ నగర్ కాలనీ, ఉప్పల్ గణేష్ మండపం: శ్రీ వెంకట రమణ, అదనపు డీసీపీ , ఉప్పల్ జోన్; రవి కుమార్, డి ఐ , ఉప్పల్; ట్రాఫిక్ ఎస్సైలు మధు, వెంకట్ రామ్ రెడ్డి మధులు సౌత్ స్వరూప్ నగర్ కాలనీలోని గణేష్ మండపాన్ని సందర్శించి కార్యక్రమంలో పాల్గొన్నారు.

3) స్నేహపురి, నాచారం గణేష్ మండపం:వెంకట్ రెడ్డి, ఏసీపీ , ఉప్పల్ డివిజన్; శ్రీ ధనుంజయ, ఎస్ హెచ్ ఓ , నాచారం; జి . నాగరాజు, ఎస్ హెచ్ ఓ , ట్రాఫిక్ ఉప్పల్; ఎస్ ఐ విజయ సిబ్బంది స్నేహపురి, నాచారంలోని శ్రీ గణేష్ ఉత్సవ



సమితి గణేష్ మండపాన్ని సందర్శించి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అధికారులు భక్తులు, కాలనీ వాసులు మండప నిర్వాహకుల తో మాట్లాడి, గణేష్ ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం మరియు సురక్షిత డ్రైవింగ్ పద్ధతులను అవలంబించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

ఈ అవగాహన కార్యక్రమాల్లో భక్తులు, కాలనీ వాసులు, మండప నిర్వాహకులు సహచరి అభ్యర్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.భద్రతే మన బాధ్యత -- సురక్షిత ప్రయాణమే మన లక్ష్యం.ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగరాజు ధన్యవాదాలు తెలియజేశారు

# మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**ఇందిరా మహిళా శక్తి మిల్లెట్ ఫుడ్ కోర్ట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్**

**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 18. ప్రజా జ్యోతి:** మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా ఆర్థికంగా స్వావలంబన సాధించి విజయవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. మారేడ్‌పల్లిలో 'ఇందిరా మహిళా శక్తి--చైతన్య మహిళా పొదుపు సంఘం మిల్లెట్ ఫుడ్ కోర్ట్' క్యాంటీన్‌ను స్థానిక నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. క్యాంటీన్ నిర్వాహకురాలు రేణుకను ఎమ్మెల్యే అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి దివంగత ప్రధాని ఇందిరాగాంధీ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంలో భాగంగా మహిళా శక్తి క్యాంటీన్లను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. మిల్లెట్స్, పోషక విలువలు కలిగిన ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రజలకు అందించడం అభినందనీయమన్నారు.

మహిళలు నిర్వహిస్తున్న క్యాంటీన్లను ప్రజలు ఆదరించి, వారి



స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారతకు తోడ్పడాలని కోరారు. త్వరలోనే బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు లంచ్, సాయంత్రం స్నాక్స్, డిన్నర్ సేవలను విస్తరించి పెద్ద వ్యాపార సంస్థలుగా ఎదగాలని మహిళా సంఘాలకు సూచించారు.బోయిన్‌పల్లి భూములపై ఎమ్మెల్యే వ్యాఖ్యలుమీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పందిస్తూ.. గత బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూముల విషయంలో భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. బోయిన్‌పల్లిలో 8 ఎకరాల ప్రభుత్వ భూమికి సంబంధించిన అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో రికార్డులు, ఆధారాలతో ప్రస్తావించారని తెలిపారు.



ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రజా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, అక్రమంగా ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోకి వెళ్లిన ప్రభుత్వ భూములను చట్టపరమైన ప్రక్రియ ద్వారా తిరిగి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ భూములపై హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నార్సింగి సర్కిల్ కార్యాలయం మణికొండకు తరలించడం మానుకోవాలి

**నార్సింగి సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** నార్సింగి సర్కిల్ కార్యాలయం మణికొండకు తరలించడం మానుకోవాలని నార్సింగి సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగి సర్కిల్ కార్యాలయాన్ని తరలించే ప్రయత్నాలను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ నార్సింగ్ సర్కిల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డిని కలిసి నార్సింగ్ మున్సిపల్, సర్కిల్ కార్యాలయాలను తరలించవద్దని వినతి పత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నార్సింగ్ సర్కిల్ కార్యాలయాన్ని తరలిస్తే సర్కిల్ పరిధిలోని పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. గతంలో మణికొండలో ఉన్న కార్యాలయాన్ని నార్సింగ్‌కు తీసుకువచ్చామని, ఇప్పుడు తిరిగి మణికొండకు తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని



పేర్కొన్నారు. మణికొండకు కార్యాలయం తరలిస్తే జొన్నవాడ, మీర్జాగూడ, ఖానాపూర్ తదితర ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. ముఖ్యంగా ఆయా ప్రాంతాల నుంచి మణికొండకు వెళ్లేందుకు సరైన బస్సు సౌకర్యం కూడా లేదని, ప్రజలు కార్యాలయ సేవల కోసం దూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నార్సింగ్‌లోనే మున్సిపల్,



సర్కిల్ కార్యాలయాలను కొనసాగించాలని కోరారు. ప్రజల అభిప్రాయానికి వ్యతిరేకంగా నార్సింగ్ సర్కిల్ కార్యాలయాన్ని మణికొండకు తరలిస్తే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనారిటీ అధ్యక్షుడు షేక్ ముక్తార్, గణేష్ ముదిరాజ్, గణేష్ రెడ్డి, కిషన్, మహేందర్, మైపాల్, చిరంజీవి ప్రసాద్, శ్రీకాంత్ రెడ్డి, రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే కెమెరాతో.. పలు ఉల్లంఘనలకు చెక్

**ఓ ఆర్ ఆర్ ట్రాఫిక్ సాంకేతిక వ్యవస్థలపై సైబరాబాద్ సీపీ సమీక్ష**

**ఒక కెమెరా.. ఎన్నో ఉల్లంఘనల గుర్తింపు**

**రోడ్డు భద్రతకు సాంకేతికత దన్ను**

**శేరిలింగంపల్లి,సెప్టెంబరు18 )ప్రజాజ్యోతి):** ఔటర్ రింగ్‌రోడ్డుపై ట్రాఫిక్ ఉల్లంఘనలకు సాంకేతికతో చెక్ పెట్టేందుకు సైబరాబాద్ పోలీసులు సిద్ధమవుతున్నారు. ఒకే కెమెరాతో పలు రకాల ఉల్లంఘనలను గుర్తించే మల్టీ వయోలేషన్ డిటెక్షన్ సిస్టమ్ సహా అధునాతన ట్రాఫిక్ పర్యవేక్షణ వ్యవస్థల పనితీరును సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. యం. రమేష్ శుక్రవారం సమీక్షించారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన ఆయన.. ఓ ఆర్ ఆర్ పై రియల్‌టైమ్ ట్రాఫిక్ నిఘా,ఆటోమేటెడ్ ఉల్లంఘనల గుర్తింపు, రోడ్డు భద్రతకు సంబంధించిన సాంకేతిక ఏర్పాట్లను పరిశీలించారు.

**ఒక కెమెరా.. ఎన్నో ఉల్లంఘనలు గుర్తింపు..**

కంట్రోల్ రూమ్ నుంచి ఓ ఆర్ ఆర్ పై వాహనాల రాకపోకలను రియల్‌టైమ్‌లో ఎలా పర్యవేక్షిస్తున్నారో అధికారులు కమిషనర్‌కు వివరించారు. ముఖ్యంగా కొత్తగా ఏర్పాటు చేసిన సింగిల్ కెమెరా ఆధారిత మల్టీ వయోలేషన్ డిటెక్షన్ సిస్టమ్ పనితీరును ఆయన సమీక్షించారు. ఒకే కెమెరా ద్వారా పలు రకాల ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించేలా ఈ వ్యవస్థను రూపొందించారు. వీడియో అనలిటిక్స్, ఆటోమేటెడ్ ఉల్లంఘనల గుర్తింపు ద్వారా ట్రాఫిక్ నియంత్రణ, అమలును మరింత సమర్థంగా నిర్వహించేందుకు ఇది ఉపయోగపడనుంది.

**రోడ్డు భద్రతకు సాంకేతికత దన్ను...**

ఓ ఆర్ ఆర్ పై ట్రాఫిక్ నిఘా, ఆటోమేటెడ్ అమలు,రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు అందుబాటులో ఉన్న సాంకేతిక మౌలిక సదుపాయాలను సీపీ పరిశీలించారు.ట్రాఫిక్ క్రమశిక్షణ పెంపు,ప్రమాదాల నివారణలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంపై అధికారులతో చర్చించారు. ఓ ఆర్ ఆర్ పై సమర్థవంతమైన ట్రాఫిక్ నిర్వహణ, మెరుగైన రోడ్డు భద్రత కోసం సైబరాబాద్ పోలీసులు,హెచ్ జి సి ఎల్ సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఐ ఆర్ బి సీఈఓ డా.సతీందర్ సింగ్ రాణా, ప్రాజెక్ట్ హెడ్ కల్నల్ గిరీశ్వర్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బిస్వజిత్ సింగ్, సీనియర్ జీఎం చాంద్ బాషా, టోల్ జీఎం మూర్తి, ఎస్ సి ఎస్ సి సీఈఓ నవీద్, ట్రయోన్ బిజినెస్ హెడ్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.





# ఇచ్చిన మాట నెరవేర్చిన ఆకారపు అరుణ్ పటేల్

**కొత్త వాటర్ పైప్లైన్ 150ఎం ఎం మంజూరు**

**వెంకట్ రెడ్డి నగర్ డివిజన్లో సాయి కృష్ణ కాలనీ**





**ఉప్పల్,సెప్టెంబర్ 18,ప్రజా జ్యోతి:** ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ అధికారులతో కలిసి నిర్వహించిన బాస్తీ బాట కార్యక్రమంలో స్థానిక ప్రజలు తాగునీరు లేక పది సంవత్సరాల నుండి తీవ్ర ఇబ్బందులను అరుణ్ దృష్టికి తీసుకువెళ్లారు.ప్రజల కష్టాలను వెంటనే గుర్తించిన అరుణ్, ఈ విషయాన్ని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మందముళ్ళ పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళారు. ప్రజల సమస్యపై వెంటనే స్పందించిన పరమేశ్వర్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే కొత్త పైప్లైన్ పనులను మంజూరు చేయించి వేయించడం జరిగింది. సమస్యను త్వరితగతిన పరిష్కరించి నీటి ఎద్దడిని తీర్చినందుకు స్థానిక ప్రజలు మందముళ్ళ పరమేశ్వర్ రెడ్డి కి ఆకారపు అరుణ్ పటేల్ కు అధికారులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ యువజన కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు భాను ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యదర్శి బాపిరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ పాషా కురుమ సంఘం అధ్యక్షుడు సత్తయ్య భాస్కర్ రాజేష్ మహేష్ నాగేష్ సాయి కాలనీ వాసులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరు పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**మైలార్దేవుపల్లి డివిజన్‌లో వివిధ వినాయక మండపాలలో గణనాథులను దర్శించుకుని పూజలలో పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి**





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరు పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్, ఆర్జికె కాలనీ, కాటేదన్, పలు ప్రాంతాల్లో వినాయక చవితి పండుగ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పలు వినాయక మండపాల్లో గణనాథుని దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు అందరు భక్తి శ్రద్ధలతో పండుగను శాంతియుత వాతావరణం లో ఆనందంగా నిర్వహించుకోవాలని తెలిపారు.యువకులు ప్రజలు పోలీస్ అధికారులకు సహకరించాలని సూచించారు. మండపాల వద్ద తగిన జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వినాయక కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గాన్ని మరో ఐదుగురు సభ్యులతో కలిపి విస్తరణ




**ఉప్పల్,సెప్టెంబర్ 18, ప్రజాజ్యోతి:** మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గాన్ని నియమించిన జిల్లా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ కు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం కు మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ఉపాధ్యక్షులు యాసారం మహేష్, పాషం రాజు, చెరుకు మహేష్ గౌడ్, యాసారం నాగేష్, కాటపాక కుమార్, ప్రధాన కార్యదర్శులు బోడిగే కృష్ణ గౌడ్, ముదిగొండ రమేష్, సుభాష్ నాయక్, సుదర్శన్ రెడ్డి, సుక్క జయేందర్ దేశగోని శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శులు రమణ రెడ్డి, సింగం లక్ష్మణ్, కోడూరు రాజ్ కుమార్ రెడ్డి, బోల్లురి నాగరాజు, అడాల అమర్నాథ్ , అధికార ప్రతినిధి కె. వెంకటేష్ గౌడ్, కోశాధికారి దుబ్బాక శ్రావణ్ గౌడ్, కార్యవర్గ సభ్యులు దేవ్‌సింగ్ నాయక్, మహేశ్వరప్ప, విట్టల్, శ్రీనివాస్ కుమార్ కె, సతీష్, ఎస్. సుధాకర్లకు తుంగతుర్తి రవి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరూ పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని తుంగతుర్తి రవి పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, కాంగ్రెస్ పార్టీ విధానాలు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.నూతన కార్యవర్గం సమిష్టి కృషితో మేడిపల్లి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ, నూతన బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరికీ మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎల్‌బీనగర్‌లో చెన్నై షాపింగ్ మాల్ ఎగ్జిబిషన్ అండ్ సేల్ ప్రారంభం

**బీడీ రెడ్డి గార్డెన్‌లో హైదరాబాద్ అతిపెద్ద ఎగ్జిబిషన్ అండ్ సేల్‌కు విశేష స్పందనలి**

**ముఖ్య అతిథిగా హాజరైన హీరోయిన్ హెబ్బా పటేల్**




**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి)**ఎల్‌బీనగర్ బీఎన్‌రెడ్డి నగర్‌లోని బీడీ రెడ్డి గార్డెన్‌లో చెన్నై షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ అతిపెద్ద ఎగ్జిబిషన్ అండ్ సేల్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ హీరోయిన్ హెబ్బా పటేల్ హాజరై, నిర్వాహకులతో కలిసి ఎగ్జిబిషన్‌ను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా హీరోయిన్ హెపా పటేల్ మాట్లాడుతూ హైదరాబాద్ నగర ప్రజలకు, ముఖ్యంగా ఎల్‌బీనగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు ఒకే వేదికపై వివిధ రకాల వస్త్రాలు, ఫ్యాషన్ కలెక్షన్లు, ఆకర్షణీయమైన ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. చెన్నై షాపింగ్ మాల్ నిర్వహిస్తున్న ఈ ఎగ్జిబిషన్‌లో ప్రత్యేకమైన, విభిన్నమైన కలెక్షన్లు అందుబాటులో ఉండటం విశేషమని పేర్కొన్నారు.సెప్టెంబర్ 18 నుంచి 27వ తేదీ వరకు పది రోజుల పాటు ఈ ఎగ్జిబిషన్ అండ్ సేల్ కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.వేరే ఎక్కడ కనిపించని అరుదైన డిజైన్లు,ఇంకెవ్వరు ఇవ్వలేని భారీ తగ్గింపు ధరలలో ఉన్నాయని,ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు.ప్రారంభోత్సవం అనంతరం హీరోయిన్ హెపా పటేల్ ఎగ్జిబిషన్‌లోని వివిధ స్టాళ్లను సందర్శించి అక్కడ అందుబాటులో ఉన్న పలు రకాల కలెక్షన్లను పరిశీలించారు. మహిళలు, పురుషులు, పిల్లల కోసం అందుబాటులో ఉంచిన వివిధ రకాల వస్త్రాలు, ఫ్యాషన్ ఉత్పత్తులు, ప్రత్యేక కలెక్షన్లను ఆమె ఆసక్తిగా పరిశీలించారు.

పది రోజుల పాటు ప్రత్యేక సేల్

చెన్నై షాపింగ్ మాల్ ఎగ్జిబిషన్ అండ్ సేల్‌లో వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా విభిన్న రకాల కలెక్షన్లను అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. నాణ్యతతో పాటు ఆకర్షణీయమైన ధరల్లో ఉత్పత్తులను అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.పండుగలు, శుభకార్యాలు, కుటుంబ వేడుకలు, రోజువారీ వినియోగానికి అనుగుణంగా వివిధ రకాల ఫ్యాషన్ కలెక్షన్లు ఒకే చోట లభించడం ఈ ఎగ్జిబిషన్ ప్రత్యేకతగా నిర్వాహకులు తెలిపారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వినియోగదారులు ఎగ్జిబిషన్‌ను సందర్శించి తమకు నచ్చిన ఉత్పత్తులను కొనుగోలు చేయవచ్చున్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 18 నుంచి 27 వరకు బీఎన్‌రెడ్డి నగర్ బీడీ రెడ్డి గార్డెన్‌లో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో చెన్నై షాపింగ్ మాల్ నిర్వాహకులు వెంకట్రావు, కృష్ణారావు సిబ్బంది, స్థానిక ప్రముఖులు, అభిమానులు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆదాయాలు వ్యవసాయాభివృద్ధిపై దృష్టి

**దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ వ్యవసాయ సదస్సు**






**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి)**:కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ వ్యవసాయ సదస్సులో ప్రసంగించారు. ఈ ప్రాంత వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లు, అవకాశాలపై సదస్సులో చర్చలు జరిగాయి.ఎల్‌నినో ప్రభావం, పంటల వైవిధ్యీకరణ, రాబోయే రబీ సీజన్ అంశాలపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.ఈ చర్చలు కేవలం అభిప్రాయాల మార్పిడి కోసం కాదని, రైతుల జీవితాల్లో స్పష్టమైన మార్పులు తీసుకురావడం, దేశ ఆహార భద్రతను బలోపేతం చేయడం, వ్యవసాయం ద్వారా ఉపాధి అవకాశాలను విస్తరించడం,వ్యవసాయ రంగం ద్వారా ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు తీసుకురావడమే లక్ష్యమని చౌహాన్ అన్నారు. దేశమే మొదటి ప్రాధాన్యం అనేది ప్రభుత్వ మార్గదర్శక సూత్రమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉందన్న దానిని పరిగణనలోకి తీసుకోకుండా వ్యవసాయ సమస్యలను కేంద్రం పరిశీలిస్తుందని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడే పరిష్కారాలే తమ లక్ష్యమని అన్నారు. యంత్రాలు రొట్టెలు తయారు చేయగలవు.. కానీ గోధుమలు పండించలేవు కృత్రిమ మేధస్సు, మెషీన్ లెర్నింగ్, రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతలు ప్రపంచాన్ని మారుస్తూనే ఉంటాయని, అయినప్పటికీ వ్యవసాయానికి ప్రత్యామ్నాయం లేదని చౌహాన్ అన్నారు.పండ్లు, కూరగాయలు, ధాన్యాలు పొలాల నుంచే వస్తాయి.వాటిని పండించేది రైతులే. వ్యవసాయం లేకుండా ప్రపంచం నడవదు అని ఆయన చెప్పారు.యంత్రం రొట్టె తయారు చేయగలదేమో కానీ గోధుమను ఉత్పత్తి చేయలేదని అన్నారు. ధాన్యం ఎప్పటికీ పొలంలోనే పండాలి.అందుకే రైతు కేవలం అన్నదాత మాత్రమే కాదు, జీవనదాత కూడా అని పేర్కొన్నారు.రైతులకు సేవ చేయడం అంటే తనకు దేవునికి సేవ చేసినట్టేనని, ఎందుకంటే వ్యవసాయం మానవ జీవితానికి మూలాధారమని ఆయన చెప్పారు. భారత వ్యవసాయ రంగానికి మూడు ప్రధాన లక్ష్యాలను ఆయన వివరించారు. మొదటిది 140 కోట్లకు పైగా జనాభాకు ఆహార భద్రత కల్పించడం. ప్రస్తుత పరిస్థితుల్లో ఇది మరింత కీలకమైందని, ఆహార అవసరాల కోసం భారత్ ఇతర దేశాలపై ఆధారపడలేదని అన్నారు. రెండో లక్ష్యం రైతుల జీవనోపాధిని భద్రపరచడం. దేశానికి అన్నం పెట్టే రైతు కూడా సురక్షితంగా, సుసంపన్నంగా జీవించాలని, రైతుల ఆదాయాలు పెరగడం ప్రధాన ప్రాధాన్యంగా ఉండాలని చెప్పారు. మూడో లక్ష్యం పోషకాహార భద్రత. ప్రజలకు కేవలం ఆహారం మాత్రమే కాకుండా పోషక విలువలు కలిగిన ఆహారం అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ముఖ్యంగా సుగంధ ద్రవ్యాలు, కాఫీ, జీడిపప్పు, కోకో, గంధం వంటి ఉద్యాన పంటల సాగుకు దక్షిణ భారతదేశంలో అపార అవకాశాలు ఉన్నాయని చెప్పారు. పోషకాహార భద్రత బలోపేతానికి కూడా ఈ రంగాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.భారత వ్యవసాయ రంగం విస్తృత వైవిధ్యంతో కూడుకున్నదని చౌహాన్ అన్నారు. గతంలో దేశవ్యాప్తంగా ఒకే రబీ సదస్సు నిర్వహించేవారని,అయితే రాష్ట్రాల వారీగా వాతావరణ పరిస్థితులు, వనరులు, నీటి లభ్యత, నేల స్వభావం భిన్నంగా ఉంటాయని చెప్పారు. ఒకే చోట ఒక రోజు కూర్చొని మొత్తం దేశానికి ఒకే రబీ లేదా ఖరీఫ్ ప్రణాళిక రూపొందించడం సాధ్యం కాదు అని అన్నారు.


# గోషామహల్‌లో హత్యాయత్నం.. నలుగురు అరెస్ట్

**మహిళపై అసభ్య ప్రవర్తన, అక్రమ ప్రవేశం, ఆస్తి ధ్వంసం.. క్రిమినల్ బెదిరింపులు**









**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి ):** గోషామహల్ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యాయత్నం, మహిళ పట్ల అసభ్య ప్రవర్తన, అక్రమంగా ప్రాంగణంలోకి ప్రవేశించడం, ఆస్తి ధ్వంసం, దొంగతనం, క్రిమినల్ బెదిరింపులకు పాల్పడిన కేసులో నలుగురు నిందితులను గోషామహల్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. క్రైమ్ నంబర్ 345/2026 కింద బీఎన్ఎస్‌లోని వివిధ సెక్షన్లతో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

పోలీసుల వివరాల ప్రకారం నిందితులుగా

ఏ 1 ఉమేష్ కుమార్ తోష్నివాల్,

ఏ 2 ఏక్తా తోష్నివాల్,

ఏ 3 ఉమ తోష్నివాల్,

ఏ 4 కవిత తోష్నివాల్‌లను

సెప్టెంబర్ 17న మధ్యాహ్నం 1.30 గంటలకు అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరుపరిచారు.

ఇక ఏ 5 రాజేష్, ఏ 6 ప్రతీక్, ఏ 7 హరీష్‌తో పాటు మరికొందరు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

దుకాణంలో దాడి ఆస్తి ధ్వంసం

సెప్టెంబర్ 16న మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో ఫిర్యాదుదారురాలు స్వప్న బేగంబజార్ ఛత్రి వద్ద తన దుకాణంలో ఉన్న సమయంలో మట్టి బస్తాల మార్పిడి విషయమై ఉమేష్ తోష్నివాల్, ఇతరులు ఆమెపై దాడి చేసి బెదిరింపులకు పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. అనంతరం బాధితురాలు గోషామహల్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న సమయంలో ఉమేష్ భార్యలు ఉమ, కవిత, కుమార్తె ఏక్తా, మరికొందరు దుకాణంలోకి అక్రమంగా ప్రవేశించి ఆస్తిని ధ్వంసం చేయడంతో పాటు సుమారు రూ.70 వేల విలువైన సామగ్రిని తీసుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

వృద్ధురాలిపై దాడి.. మణికట్టు విరుగు

ఫిర్యాదుదారురాలి తల్లి సత్యవతి (65), కూలీలు శశికళ (50), నందుపై కూడా నిందితులు దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో సత్యవతి కుడి మణికట్టు విరిగినట్లు పేర్కొన్నారు. పదునైన చెక్కకర్రతో దాడి చేసేందుకు ప్రయత్నించడంతో పాటు బాధితురాలు, ఆమె కుటుంబ సభ్యులను ప్రాణభయంతో బెదిరించినట్లు ఫిర్యాదులో ఉంది.

గతంలోనూ కేసులు బౌండ్ ఓవర్

కేసు దర్యాప్తులో భాగంగా ఏ 1 నుంచి ఏ 4 నిందితులు తమ దుకాణంలో ఉన్నట్లు సమాచారం అందడంతో గోషామహల్ పోలీసులు అక్కడికి చేరుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం వారిని అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరుపరిచారు. ఏ 1, ఏ 2లకు గతంలోనూ క్రిమినల్ కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

గతంలో నిందితులపై నిరోధక చర్యలు (బౌండ్ ఓవర్) తీసుకున్నప్పటికీ మళ్లీ నేరానికి పాల్పడిన నేపథ్యంలో, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చట్టప్రకారం మరిన్ని నిరోధక చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు కొనసాగుతోంది.

ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి

వ్యాపార, ఆస్తి లేదా వ్యక్తిగత వివాదాలను చట్టబద్ధమైన మార్గాల్లోనే పరిష్కరించుకోవాలని గోషామహల్ పోలీసులు ప్రజలకు సూచించారు. ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని, బెదిరింపులు, దాడులు, ఆస్తి ధ్వంసం, అక్రమ ప్రవేశం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# యూపీఐతో గ్లోబల్ రెమిటెన్స్‌కు విజ్ ఫైనాన్సియల్ యాప్



**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** యూపీఐ ఆధారిత చెల్లింపులను అంతర్జాతీయ మనీ ట్రాన్స్‌ఫర్లతో అనుసంధానిస్తూ విజ్ ఫైనాన్సియల్ కొత్త డిజిటల్ యాప్‌ను జీఎఫ్ఎఫ్-2026లో ఆవిష్కరించినట్లు విజ్ ఫైనాన్సియల్ వ్యవస్థాపకుడు, గ్రూప్ సీఈఓ అమీర్ నాగమ్మీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజ్ ఫైనాన్సియల్ ఇండియా డైరెక్టర్, సీఈఓ ఆర్.కృష్ణన్ తోకలసి ఆయన మాట్లాడుతూ స్విచ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా భారత్, అమెరికా, యూఏఈలను అనుసంధానించి, 80కి పైగా దేశాలకు క్రాస్-బోర్డర్ పేఔట్స్ అందించనున్నట్లు తెలిపారు. యాప్ ద్వారా రెమిటెన్సులు, ఫారెక్స్, మల్టీ-కరెన్సీ కార్డులు, యూపీఐ, బిల్ పేమెంట్లు, రీచార్జ్‌లు, ట్రావెల్, వీసా సేవలు అందనున్నాయని తెలిపారు. భారత్‌లో 22 రాష్ట్రాల్లో 360కి పైగా బ్రాంచ్‌లతో 50 లక్షలకు పైగా కస్టమర్లకు సంస్థ సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు.

# నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్న

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి )** ఎల్లమ్మ బండ లోని శేర్లింగంపల్లి ఎల్లమ్మ బండ ప్రాంతంలో కాలనీ వాసులు ఏర్పాటుచేసిన నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ కమిటీ సభ్యులు లడ్డు ఆహ్వానం మేరకు వినాయకుడి ప్రత్యేక పూజా కార్యక్రమంలో బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా విఘ్నేశ్వరుని ఆశీస్సులతో కాలనీ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో గణేష్ కమిటీ సభ్యులు, సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్, కిరణ్, కాలనీ వాసులు, ప్రతినిదులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# దృష్టికి వస్తే సమస్యలు పరిష్కారం రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్... ఆదర్శనగర్ రోడ్ నెంబర్ 3 వద్ద గత కొద్ది రోజులుగా డ్రైనేజీ నీరు రోడ్డుపైకి ప్రవహిస్తూ పాదచరులకు, వాహనదారులకు, స్థానిక వాసులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న విషయం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ దృష్టికి రాగా.. వారు వెంటనే స్పందించారు. వెంటనే వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ డీజీఎం శ్రీహరి కి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. కార్పొరేటర్ ఆదేశాల మేరకు డీజీఎం శ్రీహరి తక్షణమే స్పందించి, సిబ్బందితో కలిసి సహాయ చర్యలు చేపట్టి డ్రైనేజీలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి సమస్యను పరిష్కరించారు.సమస్యను తక్షణమే పరిష్కరించినందుకు స్థానిక వాసులు, కాలనీ ప్రజలు కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ కి వాటర్ వర్క్స్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా నేత... గడ్డం రంజిత్‌రెడ్డి

**ఘనంగా రంజిత్‌రెడ్డి జన్మదిన వేడుకలు**

**చేవెళ్లలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు**




**చేవెళ్ల, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):** ప్రజా సేవే లక్ష్యంగా.. ప్రాంత అభివృద్ధే ఆశయంగా ముందుకు సాగిన నేతగా గడ్డం రంజిత్‌రెడ్డి ప్రజల్లో గుర్తింపు పొందారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా 'నేను ఉన్నాను' అంటూ భరోసా కల్పిస్తూ.. వారి కష్టాల్లో అండగా నిలుస్తూ.. ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడిగా ఆయన సేవలను గుర్తుచేశారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి చేవెళ్ల ప్రజల తరపున రంజిత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం, ప్రాంత అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం రంజిత్‌రెడ్డి చేసిన కృషిని గుర్తుచేశారు. ప్రజలతో మమేకమై వారి అవసరాలను తెలుసుకుని అండగా నిలిచే నాయకత్వం ఆదర్శనీయమన్నారు. రంజిత్‌రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టణ ప్రజల మౌలిక సదుపాయాలు మున్సిపల్ కమీషనర్లు ఇంజనీరింగ్ అధికారులకు ఒక సవాలు - హడ్కో జి.ఎం డాక్టర్ వివేక్





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా పట్టణ మౌలిక సదుపాయాలైన రహదారుల నిర్మాణాల్లో భాగంగా మెట్రో రైళ్లు, ఫ్లై ఓవర్లు, అండర్ పాసులుతో పాటుగా, వాటర్ అండ్ శానిటేషన్, వేస్ట్ మేనేజిమెంట్, రినేవబుల్ ఎనర్జీ, హాస్పిటల్స్, పార్కులు, తదితరమైన అనేక సౌకర్యాలు పెంచాల్సిన అవసరం ఉందని మున్సిపల్ కమీషనర్లపై ఉందని రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖా సెక్రటరీ డాక్టర్ టి.కె.శ్రీదేవి అన్నారు. తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్మెంట్, ఆధ్వర్యంలో గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా లో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ఇంప్లిమెంటేషన్ అండ్ అర్బన్ ఫైనాన్సింగ్ పై శుక్రవారం 18 2026న మున్సిపల్ కమీషనర్లు, మున్సిపల్ ఇంజనీర్లకు ఒకరోజు వర్క్ షాప్ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ టి.కె.శ్రీదేవి మాట్లాడుతూ వికసిత్ భారత్, తెలంగాణ రైసింగ్ లక్ష్యాలన్నీ ఒకటేనని, నగర మౌలికవసతులు గ్రోత్ ఇంజన్స్ గా, గ్రోత్ హబ్స్ గా పెంచాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందన్నారు. వాటర్ బాడీస్, గ్రీనరీతో పాటుగా నగరంలో మనుషులు నడిచేవిధంగా దారులు ఏర్పాటుచేసినపుడు వాతావరణ కాలుష్యం కూడా తగ్గుతుందని, అర్బన్ ఛాలెంజ్ కింద ప్రతి మున్సిపల్ అధికారి సవాల్ గ తీసుకుని వున్న వనరులను సద్వినియోగం చేసుకుంటూనే హడ్కో లాంటి నిధుల ద్వారా రుణాలు పొందినప్పటికీ తిరిగి చెల్లించే విధంగా నిధులు సమకూర్చుకోవాలని డాక్టర్ శ్రీదేవి అన్నారు. హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ హడ్కో జనరల్ మేనేజర్ ఫైనాన్స్ డాక్టర్ వివేక్ మాట్లాడుతూ మున్సిపల్ మౌలిక వసతులు పెంచాలంటే సుమారు 75 లక్షల కోట్ల బడ్జెట్ అవసరమవుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ తో పాటుగా వివిధ బ్యాంకులు, హడ్కో ల ఆర్థిక రుణ సహాయంతో ఈ పనులు చేపట్టవచ్చని, తీసుకున్న రుణం మాత్రం మళ్ళీ తీర్చేవిధంగా మున్సిపాలిటీలు పనిచేయాల్సిన అవసరముందని డాక్టర్ వివేక్ అన్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఇన్వెస్ట్ విండో కింద హడ్కో అందిస్తున్న సౌకర్యాలు, బాంకబుల్ ప్రాజెక్టులపై డాక్టర్ వివేక్ ప్రెసెంటేషన్స్ ఇచ్చారు. ఢిల్లీకి వెలుపల నిర్వహిస్తున్న వర్క్ షాప్ ల్లో తెలంగాణాలో నిర్వహిస్తున్న ఈ వర్క్షాప్ మొదటిదని, ఇంత పెద్ద ఎత్తున మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీర్లు పాల్గొంటున్న ఈ సమావేశం తమకెంతో సంతోషాన్ని ఇస్తోంద న్నారు, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజెమెంట్ డైరెక్టర్ జి. లావణ్య వర్క్ష షాప్ ప్రాధాన్యతను వివరిస్తూ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ డాక్టర్ శ్రీదేవి అర్బన్ ఛాలెంజింగ్ ఫండ్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఉన్నతాధికారులతో నిర్వహిస్తున్న ఈ వర్క్షాప్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పొన్నాల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా మహా గణనాథుని నిమజ్జన యాత్ర

దుర్గా నగర్‌లో భక్తిశ్రద్ధలతో కొనసాగిన నిమజ్జన వేడుకలు

ముఖ్య అతిథులుగా హాజరైన వివిధ పార్టీల నాయకులు, బహుజన ఉద్యమ నేతలు

**ఉప్పల్, సెప్టెంబర్ 18 ( ప్రజా జ్యోతి ):** దుర్గా నగర్‌లో పొన్నాల లలిత (ఎక్స్ వార్డు మెంబర్) ఆధ్వర్యంలో మహా గణనాథుని నిమజ్జన యాత్రను ఘనంగా నిర్వహించారు. పొన్నాల మహేందర్ ఆధ్వర్యంలో సాగిన యాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. భక్తుల సందడితో దుర్గా నగర్‌లో పండుగ వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా మంద కార్తిక్ మాట్లాడుతూ, గణేష్ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కేశపాక రామచందర్, ఎంఎస్పీ జాతీయ నాయకులు, మేడ్చల్ ఇన్‌చార్జి కొరాపాక అంజి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇటుక కిషన్, హైదరాబాద్ ఇన్‌చార్జి, మల్లికార్జున్ గౌడ్,టేకులపల్లి రామచందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,దళిత రత్న అవార్డు గ్రహీతలు సీనియర్ జర్నలిస్టులు ఏళ్ల సంతోష్ కుమార్, ఇడపాక సురేష్, సీనియర్ జర్నలిస్టులు ఎం చిరంజీవి, శివ అద్వైత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే అరికెపూడి గాంధీ పై కూడా అనర్హత వేటు

దానం నాగేందర్‌పై హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు

పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన ప్రభుత్వానికి గుణపాఠం

ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**బీఆర్ఎస్ తరఫున ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచి, అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన దానం నాగేందర్‌ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువలకు కీలక పరిణామమని ఉద్యమ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్ అన్నారు. ప్రజలు ఒక పార్టీ గుర్తుపై ఓటు వేసి గెలిపించిన అనంతరం ప్రజా తీర్పును పక్కనపెట్టి పార్టీ మారడం ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసే చర్య అని ఆయన పేర్కొన్నారు. దానం నాగేందర్‌పై దాఖలైన అనర్హత పిటిషన్లను తిరస్కరిస్తూ అసెంబ్లీ స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు పక్కనపెట్టిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా వ్యవహరించిందని రవీందర్ యాదవ్ ఆరోపించారు. హైకోర్టు తీర్పుతో పార్టీ ఫిరాయింపుల విషయంలో చట్టం, రాజ్యాంగ నిబంధనల ప్రాధాన్యత మరోసారి స్పష్టమైందన్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఇతర ఎమ్మెల్యేలకు కూడా దానం నాగేందర్ వ్యవహారంపై వచ్చిన తీర్పు ఒక హెచ్చరికగా భావించాలని రవీందర్ యాదవ్ అన్నారు. ప్రజల తీర్పును గౌరవించకుండా పార్టీ మారిన వారంతా చట్టపరమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల ద్వారా అధికార బలాన్ని పెంచుకోవచ్చని భావిస్తే, ప్రస్తుత పరిణామాలు ఆ విధానంపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని ఆయన అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించడంతో పాటు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, చట్టాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.

శేరిలింగంపల్లిలోనూ ఉప ఎన్నిక ఖాయం...

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ విషయంలోనూ త్వరలోనే అనర్హత వేటు పడుతుందని చిర్రా రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.తద్వారా శేరిలింగంపల్లిలో ఉప ఎన్నికకు పరిస్థితులు ఏర్పడతాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం మానుకోవాలని, ప్రజల తీర్పును గౌరవించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపై దృష్టి సారించాలని సూచించారు.అధికారం శాశ్వతం కాదు.. ప్రజల తీర్పే అంతిమం. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది అని చిర్రా రవీందర్ యాదవ్ అన్నారు.

## బంగారు గణేష్‌పై తప్పుడు ప్రచారం..

సోషల్ మీడియా పోస్టులపై పోలీసుల స్పష్టత

హైదరాబాద్ సెప్టెంబర్ 18 ( ప్రజా జ్యోతి ) :గోషామహల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిష్ఠించిన “లీ చీ కా రాజా గణేష్--2026” విగ్రహంపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాలు ప్రజల్లో గందరగోళానికి దారితీస్తున్నాయని గోషామహల్ పోలీసులు స్పష్టం చేశారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ తదితర సామాజిక మాధ్యమాల్లో విగ్రహానికి సంబంధించి తప్పుడు, నిరాధార సమాచారంతో కూడిన ఫొటోలు, వీడియోలు, పోస్టులు విస్తృతంగా ప్రచారం అవుతున్నట్లు పోలీసులు తెలిపారు. 24 క్యారెట్ల బంగారు పూత అంటూ ప్రచారం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టుల్లో గణేష్ విగ్రహాన్ని సుమారు 48 కిలోల పంచలోహాలతో తయారు చేశారని, 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారు పూత పూశారని, 3,83,800 అమెరికన్ డైమండ్లు అమర్చారని ప్రచారం జరుగుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ముఖ్యంగా “24 క్యారెట్ల బంగారు పూత” అనే అంశాన్ని పదేపదే ప్రస్తావించడం ద్వారా విగ్రహం కోట్లాది రూపాయల విలువైన బంగారంతో తయారైందనే భావన ప్రజల్లో కలిగేలా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. సోషల్ మీడియా పోస్టులపై గోషామహల్ పోలీసుల స్పష్టత అయితే సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ ప్రచారంలో వాస్తవం లేదని గోషామహల్ పోలీసులు అధికారికంగా స్పష్టం చేశారు. స్థానికంగా ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం ప్రచారంలో పేర్కొన్న విలువైన లోహాలతో లేదా 24 క్యారెట్ల బంగారు పూతతో తయారు కాలేదని తెలిపారు. విగ్రహానికి బంగారు పూత పూశారనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని పోలీసులు పేర్కొన్నారు.

వ్యాపార ప్రచారం కోసమేనా?

పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం, “లీ చీ కా రాజా గణేష్” ఉత్సవ కమిటీకి చెందిన కొందరు సభ్యులు, నిర్వాహకులు తమ వ్యాపార సంస్థ “లీ ఛీ పెరల్స్ అండ్ జెవెల్స్ ”కు ప్రచారం కల్పించుకునే ఉద్దేశంతో ఈ సమాచారాన్ని సృష్టించి ప్రచారం చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. వ్యాపార ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రచారం చేశారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విగ్రహం విలువపై అతిశయోక్తి ప్రచారం జరగడం వల్ల భక్తుల్లో అనవసరమైన ఆసక్తి, అపోహలు ఏర్పడటమే కాకుండా ఉత్సవాల సమయంలో భద్రతాపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరించారు.ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే ప్రతి పోస్టును నిజమని నమ్మకుండా, అధికారిక వర్గాలు వెల్లడించే సమాచారాన్నే ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు. విగ్రహంలోని లోహాల వివరాలు, బరువు, డైమండ్ల సంఖ్య, బంగారు పూత వంటి అంశాలపై



ఆధారాలు లేని ప్రచారాలను నమ్మవద్దని కోరారు.

**ఫేక్ న్యూస్ షేర్ చేస్తే చర్యలు**

వాస్తవాలను నిర్ధారించుకోకుండా పుకార్లు, తప్పుడు వార్తలు, ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేయడం లేదా ఫార్వర్డ్ చేయడం వల్ల ప్రజల్లో అపోహలు, గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని గోషామహల్ పోలీసులు హెచ్చరించారు.వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను అడ్డుకోవడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

## నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించాలి

చేవెళ్ల సీఐ కట్టా నరేందర్‌రెడ్డి



**చేవెళ్ల సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):** వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులు జాగ్రత్తగా ఉండాలని చేవెళ్ల సీఐ కట్టా నరేందర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం చేవెళ్లలోని గుండం వద్ద ఐదో రోజు నిమజ్జన ఏర్పాట్లను 11వ వార్డు కౌన్సిలర్ ఫైండ్ల మధుసూదన్‌రెడ్డితో కలిసి సీఐ పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. నిమజ్జన ఊరేగింపును ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. చిన్నారుల విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. భక్తులు పోలీసులకు, నిర్వాహకులకు సహకరించి ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని సీఐ కోరారు.

## వినాయకుడి కృపతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి

వైభవంగా వినాయక నిమజ్జనాలు.. అన్న ప్రసాద వితరణలో చైర్‌పర్సన్



**చేవెళ్ల, సెప్టెంబర్18(ప్రజా జ్యోతి):** వినాయకుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి ఆకాంక్షించారు. చేవెళ్ల మండల ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని ప్రత్యేక పూజలు పాల్గొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా స్థానిక యువకుడు బాలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి ఐదో రోజు నిమజ్జన కార్యక్రమాన్ని శుక్రవారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ పుష్కరిణిలో ఘనంగా నిర్వహించారు. యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మోడల్ స్కూల్ కాలేజీలో ఏర్పాటు పూజా కార్యక్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద వితరణలో చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డితో పాటు కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, కళ్యాణి యాదగిరి, రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్త, టేకులపల్లి శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుర్వ పాండు, యువ నాయకుడు వైభవ్‌రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు అతెల్లి అనంతరెడ్డి, పాత్రికేయ మిత్రులు, ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు

భూ బాధిత రైతులకు న్యాయం చేస్తాం.. ఆర్డీవో హామీ


కబ్జా భూములకు కూడా పూర్తి పరిహారం ఇవ్వాలి

ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డికి భూ బాధిత రైతుల వినతి



**యాచారం, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** భూ బాధిత రైతులెవరు ఆందోళన చెందవద్దని రైతులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని ఆర్డీవో శ్రీనివాసరెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. శుక్రవారం మొండిగౌరెల్లి గ్రామానికి చెందిన సర్పంచ్, పాలకవర్గం, బాధిత రైతులు తదితరులు ఆర్డిఓను కలసి వినతి అందజేశారు. వారంతా పరిహారం విషయమై ఆర్డిఓ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలోని 19, 68, 127 సర్వే నెంబర్లలో ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న పట్టా భూములతో పాటు సేద్యం చేసుకుంటున్న భూములకు కూడా పూర్తిస్థాయి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ విషయమై స్పందించిన ఆర్డిఓ రైతులందరికీ తప్పకుండా న్యాయం చేస్తామని చెప్పారు. అయితే కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు నిర్వహించిన సర్వే ప్రకారం పరిహారం చెల్లించనున్నట్లు చెప్పారు. ఏ ఒక్క రైతుకు పరిహార విషయంలో అన్యాయం జరగనివ్వమని పట్టా భూములతో పాటు సాగు భూములకు కూడా పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆర్డిఓ ను కలిసిన వారిలో మాజీ ప్రజా ప్రతినిధులు, పలువురు రైతులు ఉన్నారు.

## విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్ ,సెప్టెంబర్ 18,ప్రజాజ్యోతి:** విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉమ్మడి చిల్కానగర్ డివిజన్లోని సాయిరాం నగర్ కాలనీలో బీరప్ప గడ్డ, శ్రీనగర్ కాలనీ లోనీ,పలు వినాయక మండపాలలో ప్రత్యేక పూజలో పాల్గొన్న చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం మండపాలలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారుమాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ఎల్లప్పుడూ సుఖ సంతోషాల తో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కొనియాడారు.

# అనధికార నిర్మాణాలపై సీఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ కఠిన చర్యలు

సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి సృజన





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో అనధికార నిర్మాణాలను గుర్తించి చర్యలు చేపట్టేందుకు మూడు జోన్లలో ఫీల్డ్ స్థాయిలో తనిఖీలు,ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను సీఎంసీ బృందాలు కొనసాగిస్తున్నాయి. భవన నిర్మాణ నిబంధనలను అమలు చేయడంలో భాగంగా గుర్తించిన ఉల్లంఘనలపై నిర్దేశిత విధానం ప్రకారం చర్యలు చేపడుతున్నారు. శుక్రవారం చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యల్లో 13 అనధికార నిర్మాణాలను గుర్తించి,14 నిర్మాణాలను కూల్చివేశారు.అలాగే 2 నోటీసులు జారీ చేశారు.గుర్తించిన ప్రతి కేసును నిర్దేశిత ప్రక్రియ మరియు అమలులో ఉన్న భవన నిర్మాణ నిబంధనల ప్రకారం తదుపరి చర్యలకు తీసుకెళ్తున్నారు. జోన్‌ల వారీగా చేపట్టిన కూల్చివేతలు: శేరిలింగంపల్లి జోన్: 4,కూకట్‌పల్లి జోన్: 4,కుత్బుల్లాపూర్ జోన్: 6,మూడు జోన్లలో సీఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు క్షేత్రస్థాయిలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ,గుర్తించిన అనధికార నిర్మాణాలపై అవసరమైన చర్యలు చేపడుతున్నాయి.ప్రతి కేసును నిర్దేశిత విధానం మరియు వర్తించే నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటున్నారు. గుర్తించిన అనధికార నిర్మాణాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రతి కేసును సకాలంలో అనుసరించి అవసరమైన ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు చేపట్టాలని సీఎంసీ కమిషనర్ సంబంధిత అధికారులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను ఆదేశించారు. అవసరమైన చోట సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.అనధికార నిర్మాణాలను నియంత్రించడం,భవన నిర్మాణ నిబంధనల అమలును నిర్ధారించడం లక్ష్యంగా సీఎంసీ పరిధిలో తనిఖీలు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# విద్యార్థులకు ఈతను పాఠ్యాంశంగా చేర్చాలి.. 25 ఏళ్లుగా నా పోరాటం: కోల రవీందర్ ముదిరాజ్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి )** ఈత ఒక సాధన, అని, సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్,ఆవేదన,ఈత రానిది నీటిలో దిగరాదు, ఈత వచ్చినవాడు నోటితో నీళ్లు చిమ్ము తాడు కాళ్లు చేతులు నీళ్లపై కొడతాడు, ఈతరాని వాడు భయంతో చేతులు పైకి కాళ్లు కిందకు నీళ్లు తాగుతాడు మునిగి చనిపోతాడు, ఆ సమయంలో ఎవరైనా వెళ్ళితే గట్టిగా వాటేసుకుంటాడు ఇద్దరు చనిపోతారు, అప్పుడు తాడు గాని,చున్ని కానీ చీర కానీ ధోతి గాని కర్ర కాని,అందివ్వాలి, తల వెంట్రుకలు బట్టి లాగాని అని విద్యార్థులకు బోధించాలి, ఈత వస్తే రెండు మార్కులు ఇస్తామని నాలుగవ తరగతి నుంచి విద్యార్థులకు చెప్పాలి, తరగతి గదిలో తీరి రూపములో,చెప్పాలి, ఈ విధంగా ప్రాక్టికల్ తల్లిదండ్రులు నేర్పిస్తారు, ప్రభుత్వ ఉద్యోగం రావాలన్న ఈత కంపల్ సరి అని ప్రశ్రీ ఇవ్వాలి,చెప్పాలి,ఈ పోరాటం 25 సంవత్సరాల నుండి వైయస్సార్ మొదలు, స్థానిక శాసనసభ్యులు, మరియు విధాన సభ్యులకు, ఎమ్మెల్సీ,ఐఐటి రామయ్య కు, ఇప్పుడున్న ముఖ్యమంత్రి వరకు 32 మంది జిల్లా కలెక్టర్లకు,గవర్నర్కు విద్యాశాఖ మంత్రులకు వినతి పత్రం ఇచ్చినాను మొన్ననే ప్రస్తుత విద్యాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి వినతి పత్రం ఇచ్చినాను ఆయన శ్రద్ధగా విన్నారు అది క్రీడలలో ఒక పాఠ్యాంశంగా చేరుస్తానని మాట ఇచ్చారు, ఇంకా ఎంతమంది విద్యార్థులు చనిపోతే ఈ అధికారులు ప్రజాప్రతినిధులు స్పందిస్తారు పత్రికల్లో చదివాను మీడియాలో చూశాను సంగారెడ్డి జిల్లాలో ఆరుగురు విద్యార్థులు చనిపోవడం అందులో ఇద్దరు విద్యార్థులకు ఈత రావడంతో పైకి రావడం గమనించండి, )పాఠ్యంశం చేర్చాలని, స్విమ్మింగ్ పూల్ కట్టే అవసరం లేదు, పాఠ్యంశం లో పెడితే చాలు ప్రతి విద్యార్థికి 50% అవగాహన వస్తుంది పాము విషం అని చెప్పారు,టీచర్ తేలు కుడుతదని, విషం,చెప్పింది టీచర్, తల్లిదండ్రులు,కరెంట్ వైర్ షాట్ కొడుతుందని చెప్పారు కానీ ఈతరానిది చెరువుల్లో,కాలువల్లో బావులలో,దిగ రాదు అని ఎవరు చెప్పలేదు, కాలువ పక్కన, చెరువు గట్టు పైన, వెళ్లే వారు, చూసిన ఎవ్వరు కూడా ఎందుకు దిగినారు నీళ్లలో మీకు ఈత వస్తుందా అని అడిగిన మానవులు ఎవరు,లేరు,చనిపోయిన తర్వాత ధర్నా చేస్తారు నష్టపరిహారం ఇవ్వమంటారు ఎమ్మెల్యే రావాలి మంత్రి రావాలి అధికారులు రావాలని ధర్నాలు చేస్తారులేరు నష్టపరిహారం ఇవ్వమంటారు ప్రతి ఒక్కరూ ఈత నేర్చుకోవాలని ఎవ్వరు కూడా ప్రకటన చేయరు , పెళ్లి కాగానే, రెండు సంవత్సరాల లోపు పిల్లలు కలగకపోతే తల్లి కానరాని రాయికి, తెలిసిన ప్రతి డాక్టర్ను మొక్కుతుంది, తల్లిదండ్రుల ఘోష ఎంతుంటుందో ఒకసారి ఆలోచించండి, ఈ రోజుల్లో ఒక్కరు లేక ఇద్దరు చాలు అంటున్నాం, అందుకని పాఠ్యాంశంలో చేర్చాలని నా ప్రయత్నం, కన్న తల్లితండ్రుల కడుపు కోత,గోశ, ఆవేదన, పొడుపు కథ రూపంలో పాఠ్యాంశం తయారుచేసి అన్ని ప్రభుత్వాలకు ఇచ్చాను, వినాయక చవితి నిమజ్జనంతదుపరి, పాఠ్యాంశంలో చేర్చేంత వరకు, నేను గృహనిర్బంధంలో నిరాహార దీక్ష చేస్తానని తెలియపరుస్తున్నాను

# నిబంధనలకు విరుద్ధంగా వైద్యం అందించే వారిపై కఠిన చర్యలు తప్పవు

రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వర్ణకుమారి

నార్సింగి,హాఫీజ్ పేట్ లో వైద్యాధికారులు

అనుమతి లేకుండా వైద్యం నిర్వహిస్తున్న రెండు క్లినిక్ లు సీజ్






**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** నిబంధనలకు విరుద్ధంగా వైద్యం అందించే వారిపై కఠిన చర్యలు తప్పవని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వర్ణకుమారి హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న అక్రమ క్లినిక్లు, ప్రయోగశాలలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు.రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ స్వర్ణకుమారి ఆదేశాల మేరకు శు క్రవారం నిర్వహించిన తనిఖీల్లో హాఫీజ్ పేట్, నార్సింగి సర్కిల్ పరిధిలో రెండు క్లినిక్లను అధికారులు సీజ్ చేశారు. హాఫీజ్ పేట్ లోని ఆస్ఐఏ క్లినిక్ అండ్ దయాగ్నస్టిక్ సెంటర్లో అనుమతులు లేకుండా వివిధ రకాల రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గుర్తించిన అధికారులు క్లినిక్ను సీజ్ చేశారు. అనంతరం నార్సింగి సర్కిల్ పరిధిలోని నెమలి నగర్ లో ప్రియదర్శిని క్లినిక్ ను నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నట్లు గుర్తించి అక్కడి సీజ్ చేసి తాళం వేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ స్వర్ణకుమారి మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వైద్యం అందించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రయోగశాలలపై అనుమతి లేని తనిఖీలు క్లినిక్లు, నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

ఈ తనిఖీల్లో డీఈఎం ఓ గంగసాని మంజుల, శ్రీనివాస్, తదితర వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# విగ్నేశ్వర యూత్ గణనాథునికి ప్రత్యేక పూజలు

పూజలు చేసిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాము

మండపం నిర్మాణానికి రూ. 33 వేల విరాళం



**యాచారం, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** తాడిపర్తిలో విగ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న వినాయక మండపం నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నీలం రాములు రూ. 33 వేలు విరాళంగా అందజేశారు. తన కుమారుడు షణ్ముఖ తేజ్ పుట్టినరోజు సందర్భంగా నీలం రాము దంపతులు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులకు విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నీలం రాములు మాట్లాడుతూ గ్రామంలో యువకులు భక్తి శ్రద్ధలతో వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని, యువత ఇలాంటి సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ముందుండాలని అన్నారు. తన కుమారుడి పుట్టినరోజును పురస్కరించుకుని ఈ చిన్న సహాయం అందించడం సంతోషంగా ఉందని తెలిపారు.

# స్వర్గీయ కొలన్ సులోచనమ్మ దశదినకర్మ సందర్భంగా ఘన నివాళులు!!



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మాతృమూర్తి స్వర్గీయ కొలన్ సులోచనమ్మ దశదినకర్మ కార్యక్రమం శుక్రవారం కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సులోచనమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# లడ్డూ వేలంలో మత సామరస్యం

వినాయకుడి లడ్డూను దక్కించుకున్న మొయిజ్



**చేవెళ్ల, సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఘటన ఊరెళ్ల 2వ వార్డులో చోటుచేసుకుంది. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుడి లడ్డూ వేలంలో మైనారిటీ వర్గానికి చెందిన మొయిజ్ ఉత్సాహంగా పాల్గొని లడ్డూను దక్కించుకున్నారు. మతాలకు అతీతంగా వినాయక ఉత్సవాల్లో అందరూ కలిసిమెలిసి పాల్గొనడం సంతోషకరమని స్థానికులు పేర్కొన్నారు. మొయిజ్ లడ్డూను కొనుగోలు చేయడం సోదరభావానికి నిదర్శనమని తెలిపారు. ఈ ఘటనపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# జ్యోతినగర్‌లో ఘనంగా నాలుగో రోజు గణేష్ పూజలు.. మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్‌కు ఘన సన్మానం



**అల్వాల్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** ఓల్డ్ అల్వాల్ జ్యోతినగర్ కాలనీలో లంబోదర సేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు గణేష్ పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ముఖ్య అతిథిగా హాజరై విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా సమాజ సేవలో అందిస్తున్న సేవలను అభినందిస్తూ లంబోదర సేన తరఫున జి. హరి ప్రకాష్ రాజ్ జితేందర్ నాథ్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.కార్యక్రమంలో బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్, కాళివాసులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ ఎంక్లేవ్‌లో ఘనంగా వినాయక పూజలు

కాలనీ వాసులకు ఘననాథుడి ఆశీస్సులు ఉండాలి: సీఐ ప్రశాంత్



**అల్వాల్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** లక్ష్మీ ఎంక్లేవ్ కాలనీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడికి అల్వాల్ సీఐ ప్రశాంత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రాఘవేందర్ రెడ్డి, రామకృష్ణ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా సీఐ ప్రశాంత్ మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణంలో కాలనీ వాసులు గణపతిని ప్రతిష్ఠించి నిత్య పూజలు నిర్వహించడం ఆనందదాయకమన్నారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో కాలనీ వాసులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం పోలీసు అధికారులను కాలనీ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, కోటేశ్వర రావు, భక్తవత్సల రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, అసోసియేషన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# స్కూల్ నుంచి వెళ్లిన బాలుడు అదృశ్యం!

**రాహుల్ ఆచూకీ కోసం హయత్‌నగర్ పోలీసుల ముమ్మర గాలింపు.. తల్లి తీవ్ర ఆందోళన**

**అబ్దుల్లాపూర్‌మెట్టు, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** కుంట్లూరులో పాఠశాల నుంచి వెళ్లిపోయిన పదేళ్ల బాలుడు అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కుమారుడు కనిపించకపోవడంతో తల్లి తీవ్ర ఆందోళనకు గురవుతోంది. బాలుడి ఆచూకీ కోసం హయత్‌నగర్ పోలీసులు అన్ని చర్యలు చేపట్టారు. హయత్‌నగర్ ఎస్ఐ అరుణ్‌కుమార్, బాలుడి తల్లి శివాని, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. కుంట్లూరు శివపార్వతుల విగ్రహాల సమీపంలోని శివసాయికాలనీలో నివసించే బొల్లెద్దు శివాని కుమారుడు రాహుల్ (10) కుంట్లూరులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నాడు. గురువారం పాఠశాలలో ఓ విద్యార్థికి కండ్లకలక రావడంతో ఇతర విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ప్రధానోపాధ్యాయుడు ఆ విద్యార్థిని ఇంటికి వెళ్లి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. దీంతో సదరు విద్యార్థితో పాటు రాహుల్ కూడా పాఠశాల నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు. సాయంత్రం పాఠశాల సమయం ముగిసినా రాహుల్ ఇంటికి చేరుకోకపోవడంతో తల్లి ఆందోళనకు గురై పరిసర ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

**సీసీ కెమెరాల్లో బాలుడి కదలికలు**

శుక్రవారం పాఠశాల సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించగా.. రాహుల్ అటువైపు నుంచి వెళ్తున్న దృశ్యాలు రికార్డయినట్లు తల్లి తెలిపింది. హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్. శంకరయ్య పర్యవేక్షణలో ఎస్ఐ అరుణ్‌కుమార్ దర్యాప్తు చేపట్టారు. బాలుడి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి అన్ని కోణాల్లో గాలింపు చర్యలు చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. పాఠశాలలో చదువుకోవడం రాహుల్‌కు ఇష్టం లేకపోవడంతో గతంలోనూ ఇంటి నుంచి వెళ్లిపోయిన సందర్భం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. హయత్‌నగర్‌లోని వివీరా ఆసుపత్రి సమీపంలో రాహుల్‌ను చూసినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపిన నేపథ్యంలో ఆ ప్రాంతంలోనూ పోలీసులు ఆరా తీస్తున్నారు. బాలుడి ఆచూకీ త్వరలోనే లభించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎస్ఐ అరుణ్‌కుమార్ తెలిపారు.



కాగా.. తన కుమారుడు ఎక్కడ ఉన్నాడో తెలియక తల్లి శివాని తీవ్ర ఆందోళనకు గురవుతోంది. రాహుల్ ఆచూకీ తెలిసిన వారు వెంటనే హయత్‌నగర్ పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు.

# వినాయక మండపాల వద్ద నిఘా.. రోడ్డు భద్రతపై అవగాహన

**డ్రగ్స్, సైబర్ నేరాలు, మహిళల భద్రతపై పోలీసుల సూచనలు**

**ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.. నాగోల్ సీఐ మక్బూల్ జానీ**

**నాగోల్, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు నాగోల్ పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బండ్లగూడలోని రాజీవ్ సహాభావన అపార్ట్మెంట్స్, తట్టి అన్నారంలోని అన్నవరపు సత్యనారాయణ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ నియంత్రణ, మహిళలు, బాలికల భద్రత, సైబర్ నేరాల నివారణ, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై పోలీసులు వివరించారు. ఈ సందర్భంగా నాగోల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ మాట్లాడుతూ.. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ విక్రయం, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. వినాయక మండపాల వద్ద మహిళలు, బాలికలను వేధించడం, అసభ్యంగా ప్రవర్తించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని సీఐ సూచించారు. గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లను ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. అనుమానాస్పద ఫోన్‌కాల్స్, మెసేజ్‌లు వస్తే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మక్బూల్ జానీ కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీటుబెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం, రాంగ్‌రూట్‌లో ప్రయాణించడం వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. వినాయక మండపాల వద్ద వాహనాలను రోడ్డుపై ఇష్టారాజ్యంగా నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా ఉత్సవ నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. "ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం. ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి పోలీసులకు సహకరిస్తే వినాయక వేడుకలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించవచ్చు" అని సీఐ మక్బూల్ జానీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మల్లారెడ్డి, ట్రాఫిక్ హెచ్‌సీ నర్సింహా, సీ దశరథ, ఎస్సై సూర్య, ఎస్‌జీహెచ్ సహచారి లక్ష్మీకవిత తదితరులు పాల్గొన్నారు.




# చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చిన్నారులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ**

**విద్యార్థులను ప్రోత్సహించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం భీమ్ భరత్**

**మొయినాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి వేడుకలను పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు శ్రీశైలం యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జ్ భీమ్ భరత్ ఆధ్వర్యంలో చిన్నారులకు పుస్తకాలు పంపిణీ చేశారు. భీమ్ భరత్ మాట్లాడుతూ....విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని నాయకులు సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు ఉపయోగపడే విధంగా నోట్‌బుక్స్, పెన్నులు అందించడం పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేసిన శ్రీశైలం యాదవ్‌తో పాటు మొయినాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్, మున్సిపాలిటీ అధ్యక్షుడు అవురం విక్రమ్ రెడ్డి, మండల అధ్యక్షుడు బొలిగిద్ద సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు మర్రి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి ,సురంగల్ 13వ వార్డు కౌన్సిలర్ గడ్డం వెంకట్ రెడ్డి, 11 వ వర్డ్ కౌన్సిలర్ మధ్య పాగు మహేష్ ,యాదగిరి చారి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు,



# చలో కొడంగల్.. పంచ జన్య సంకల్ప సభను విజయవంతం చేయండి

**పంచ జన్య సంకల్ప సభ వాల్ పోస్టర్ విడుదల**

**అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు**

**మొయినాబాద్: సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 20న కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి మండల కేంద్రంలోని కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న పంచ జన్య సంకల్ప సభను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను శుక్రవారం మొయినాబాద్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ ఎంబీసీ రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ ప్రజాపతి, చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి బేగరి రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సామాజికంగా సమానంగా ఉండాలనే ఉద్దేశంతో పంచ జన్య సంకల్ప సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి, వ్యవసాయ అభివృద్ధి, సామాజిక న్యాయం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కవితమ్మ నాయకత్వంలో పార్టీని రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేస్తామని నాయకులు తెలిపారు. రానున్న రోజుల్లో తమ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వారు పేర్కొన్నారు. పంచ జన్య సంకల్ప సభకు చేవెళ్ల నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ చేవెళ్ల నియోజకవర్గం సహాయ కార్యదర్శి ఏనుగుల సంజీవరెడ్డి, మొయినాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎండి అన్వర్ ఖాన్, మున్సిపల్ కోశాధికారి షేక్ మొహమ్మద్ నూర్ భాయ్, మొయినాబాద్ మండల ప్రధాన కార్యదర్శి బొక్క సురేందర్ రెడ్డి, యువ నాయకులు మద్యపాక శ్రీకాంత్ సాగర్, సయ్యద్ యాహియ తదితరులు పాల్గొన్నారు,




# వినాయకుడికి మహిళల కుంకుమార్చన

**చేవెళ్ల, సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):** మున్సిపల్ కేంద్రంలోని రంగారెడ్డినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి గణనాథుడిని కొలిచారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, వినాయకుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించారు. మహిళల సామూహిక కుంకుమార్చనతో మండపం భక్తి వాతావరణంతో కళకళలాడింది.



# రోడ్డు నిర్మాణ నిధుల కోసం ఎంపీకి వినతి

**సానుకూలంగా స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్**



**మేడ్చల్, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని కొనాయపల్లి గ్రామ చౌరస్తా నుంచి జాతీయ రహదారి–44లోని కాలకల్ వరకు బీటీ లేదా సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని 22వ వార్డు కౌన్సిలర్ సద్ది నిషిత రెడ్డి ఎంపీ ఈటల రాజేందర్‌ను శుక్రవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ రహదారి నిర్మాణంతో స్థానిక ప్రజలకు రాకపోకల సౌకర్యం మెరుగుపడటంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని ఆమె ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. వినతిపై ఎంపీ ఈటల రాజేందర్ సానుకూలంగా స్పందించి, రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించేలా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు కౌన్సిలర్ సద్ది నిషిత రెడ్డి తెలిపారు. తన వినతికి తక్షణమే స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎల్లంపేట్ మున్సిపాలిటీకి చెందిన దీ=ా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ద

# భర్త అనారోగ్యంతో మానసిక ఒత్తిడి.. మహిళ బలవన్మరణం



**వనస్థలిపురం, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** భర్త అనారోగ్యంతో గత తొమ్మిదేళ్లుగా మంచానికే పరిమితం కావడంతో మానసిక ఒత్తిడికి గురైన ఓ మహిళ బలవన్మరణానికి పాల్పడిన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వనస్థలిపురం ఎస్సై గిరీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సుజాత (52) హయత్‌నగర్‌లోని వర్డ్ అండ్ డీడ్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. ఆమె భర్త స్వామి గత తొమ్మిదేళ్లుగా అనారోగ్యంతో మంచానికే పరిమితమయ్యారు. అప్పటి నుంచి కుటుంబ బాధ్యతలు, భర్త ఆరోగ్య పరిస్థితి కారణంగా సుజాత మానసికంగా ఒత్తిడికి గురైనట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం ఉదయం సుమారు 6.15 గంటలకు సుజాత ఇంట్లో అపస్మారక స్థితిలో కనిపించడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను కిందకు దించి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. ఆమె మరణంపై ఎలాంటి అనుమానం లేదని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. మృతురాలి పెద్ద కుమార్తె వినయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ రవిబాబు పర్యవేక్షణలో ఎస్సై గిరీష్‌కుమార్ దర్యాప్తు చేపట్టారు .

# జ్యోతినగర్‌లో లంబోదర సేన ఆధ్వర్యంలో ఘనంగా ఐదో రోజు వినాయక వేడుకలు



**అల్వాల్, సెప్టెంబర్ 18( ప్రజా జ్యోతి)** ఓల్డ్ అల్వాల్ జ్యోతినగర్ కాలనీలో లంబోదర సేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి వేడుకలు ఐదో రోజున భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగాయి. శుక్రవారం ఉదయం 6 గంటలకు ప్రత్యేక హోమం నిర్వహించి, భక్తులు మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదానానికి కాలనీ వాసులు, భక్తుల నుంచి విశేష స్పందన లభించగా, స్థానికుల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమం ఏర్పాట్లలో జి. హరి ప్రకాష్, బొమ్మరాజు, ఉదయ్ కుమార్, మల్లారెడ్డి, సాయి తేజ, వివేకానంద, రిత్విక్, అభి తదితరులు చురుకుగా పాల్గొన్నారు. ఐదో రోజు వేడుకలకు పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు, భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.

భక్తి, సేవా భావం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా ఐదో రోజు గణేష్ వేడుకలు విజయవంతంగా నిర్వహించడంతో కాలనీలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

# బోర్ మోటార్ వైర్ దొంగతనం కేసులో ముగ్గురు అరెస్టు

**మొయినాబాద్: సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల పరిధిలోని పెద్దమంగళారం, అప్పోజిగూడ గ్రామాల పరిధిలో వ్యవసాయ పొలాల్లో బోర్ మోటార్ల వైర్ల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను మొయినాబాద్ క్రైమ్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఆయా గ్రామాల పరిధిలోని వ్యవసాయ పొలాల్లో బోర్ మోటార్ వైర్లు చోరీకి గురైన ఘటనలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా అనుమానితుల కదలికలపై నిఘా పెట్టిన పోలీసులు దొంగతనాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులను యంజాల అరుణ్ కుమార్ అలియాస్ నాని (21), జొన్నాడ వంశీ (21), వడ్డే చరణ్ కుమార్ (19)గా పోలీసులు గుర్తించారు. అరుణ్ కుమార్, వంశీ ముడిమ్యాల గ్రామానికి చెందినవారు కాగా, చరణ్ కుమార్ రావులపల్లి గ్రామానికి చెందినవాడిగా పోలీసులు తెలిపారు. వ్యవసాయ పొలాల్లో ఏర్పాటు చేసిన బోర్ మోటార్లకు సంబంధించిన విద్యుత్ వైర్లను లక్ష్యంగా చేసుకుని నిందితులు చోరీలకు పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. కేసును ఛేదించిన మొయినాబాద్ క్రైమ్ పోలీసులను పలువురు అభినందించారు. అరెస్టు చేసిన ముగ్గురు నిందితులను శుక్రవారం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# గణనాథుని సన్నిధిలో భక్తి సందడి!

కేసారంలో మల్లిఖార్జున గణేష్ మండపంలో ఘనంగా పూజలు.. భక్తులకు అన్నదానము
కేసారం,



**మోమిన్ పెట్ సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):**వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల పరిధిలోని కేసారం గ్రామంలో శుక్రవారం మల్లిఖార్జున గణేష్ మండపంలో గణనాథునికి భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించారు. ప్రముఖ పూజారి మఠం కాశినాథ్ చేతుల మీదుగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు, యువత ఉత్సాహంగా పాల్గొని గణనాథుని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గణనాథుని ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. పూజలు, అన్నదానంతో కేసారం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనోత్సవం

గణనాథులకు పూలవర్షంతో ఘన స్వాగతం
భద్రేశ్వర టెంపుల్ వద్ద ప్రముఖుల సందడి
భారీగా మోహరించిన పోలీసు బలగాలు
అర్ధరాత్రి వరకు కొనసాగిన శోభాయాత్ర
ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ చీఫ్ మహేంద్ర రెడ్డి,
తాండూరు హిందూ ఉత్సాహక కేంద్ర కమిటీ చైర్మన్ నీరజ బాల్రెడ్డి





**తాండూరు సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** :- వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో గణేష్ నిమజ్జనోత్సవ వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలు, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన గణనాథులు ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలు అందుకున్న అనంతరం శోభాయాత్రగా నిమజ్జనానికి తరలివెళ్లారు. గణేష్ మండపాల వద్ద నుంచి ప్రారంభమైన శోభాయాత్ర ప్రధాన వీధుల మీదుగా సాగడంతో పట్టణమంతా పండుగ వాతావరణం నెలకొంది. గణనాథులకు ఘన స్వాగతం పలికెందుకు భద్రేశ్వర దేవాలయం వద్ద హిందూ ఉత్సాహక కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేదికపై నుంచి ప్రముఖులు తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, హిందూ ఉత్సాహ కమిటీ చైర్మన్ నీరజ బాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి,తదితరులు గణనాథులపై పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులతో కలిసి వారు నిమజ్జనోత్సవంలో పాల్గొన్నారు.భక్తులతో కిక్కిరిసిన ప్రధాన వీధులు
శోభాయాత్రను తిలకించేందుకు పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గణపతి బప్పా మోరియా నినాదాలతో ప్రధాన వీధులు మార్మోగాయి. యువత ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ, భక్తులు జైకారాలు చేస్తూ గణనాథులను నిమజ్జనానికి తరలించారు. పలుచోట్ల భక్తులకు మంచినీరు, ప్రసాదాలు అందించే ఏర్పాట్లు కూడ చేశారు.భారీ పోలీసు బందోబస్తు మధ్య సాగిన
నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరిగేలా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, శోభాయాత్ర మార్గాల్లో తాండూరు డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య నేతృత్వంలో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ నిర్వాహకులకు సూచనలు చేశారు.
అర్ధరాత్రి వరకు కొనసాగిన శోభాయాత్ర ఉత్సాహంగా కొనసాగుతూ అర్ధరాత్రి వరకు సాగింది. డప్పు చప్పుళ్లు, భక్తి గీతాలు, గణేష్ నామస్మరణతో పట్టణంలో సందడి నెలకొంది. వివిధ గణేష్ మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి శోభాయాత్రలో పాల్గొన్నారు. అనంతరం గణనాథులను భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. గణేష్ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా ముగియడంతో అధికారులు, పోలీసులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఊపిరిపీల్చుకున్నారు.

# చివరి వరకు ఉత్కంఠ.. అనూహ్యంగా మహిళకు అవకాశం

నవాంద్గి సొసైటీ చైర్మన్‌గా కరుణ అజయ్ ప్రసాద్
వైస్ చైర్మన్‌గా విష్ణువర్ధన్ రెడ్డి..
ఎమ్మెల్యేకు కరుణ అజయ్ ప్రసాద్, విష్ణువర్ధన్ రెడ్డి
ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు





**బషీరాబాద్ సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నవాంద్గి సొసైటీ చైర్మన్ పీఠం కరుణ అజయ్ ప్రసాద్‌కు దక్కింది. శుక్రవారం చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక ప్రక్రియ చివరి వరకు ఉత్కంఠగా సాగగా, ఊహించని పరిణామాల మధ్య చైర్మన్‌గా కరుణ అజయ్ ప్రసాద్ ఎంపికయ్యారు. వైస్ చైర్మన్‌గా విష్ణువర్ధన్ రెడ్డి ఎంపికైనట్లు తెలిసింది. చైర్మన్ పదవికి మహిళను ఎంపిక చేయడం స్థానికంగా ఆసక్తికరంగా మారింది. నామినేటెడ్ పోస్టు దక్కడంపై కరుణ అజయ్ ప్రసాద్ సంతోషం వ్యక్తం చేశారు. తనకు అవకాశం కల్పించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సొసైటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. సొసైటీ వైస్ చైర్మన్ గొట్టగ విష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# భక్తి శ్రద్దలతో నిమజ్జనోత్సవ వేడుకలు

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లడ్డు వేలం పాట
రూ 51వేలకు లడ్డు ను దక్కించుకున్న డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ రవిగౌడ్





**తాండూరు సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** :- తాండూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గణేష్ నిమజ్జనోత్సవ వేడుకల్లో భాగంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు మండపం వద్ద స్వామి వారి లడ్డు వేలం పాటలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ రవిగౌడ్ లడ్డు ను రూ.51వేలకు వేలం పాటలో దక్కించుకున్నారు. దీంతో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, క్యాంపు కార్యాలయంలోని మంటపనిర్వాకులు రవి గౌడ్ ను శాలువాతో సన్మానించి,లడ్డును తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో అందజేశారు. అనంతరం నిమజ్జనోత్సవం కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ అధికారులు పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే



**యాలాల్ సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** యాలాల మండలం హాజీపూర్ గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పరిష్కరించారు. నీటి కోసం హాజీపూర్ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుతున్నారని తెలుసుకున్న మాజీ సర్పంచ్ ఒంగోనిబాయి శ్రీనివాస్ సమస్యను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి అక్కడ బోర్లు వేయాలని ఆదేశాలు ఇచ్చారు. దీంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సంబంధిత అ?ధికారులు వెళ్లి గ్రామంలో బోర్లు వేయించారు. దీంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యేకి ధన్యవాధాలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కావలి సునీత, ఉప సర్పంచ్ కవిత, రాజు, శ్రీనివాస్, వెంకటప్ప, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనం ఉత్సవం





**యాలాల్ సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** యాలాల మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా విఘ్ననాధుని నిమజ్జోత్సవ కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి, సర్పంచ్ శివప్ప విఘ్ననాధునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, ప్రత్యక్ష పర్యవేక్షణలో ఏకదంతుని నిమజ్జన కార్యక్రమం శోభాయ మానంగా సాగింది. అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పడుతూ గణేష్ మహరాజ్ కి జై అంటూ యువత కేరింతల నడుమ శోభాయాత్ర ముందుకు సాగింది. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గం చెరువులో ఘనంగా గణేష్ నిమజ్జనం

భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా పాల్గొన్న గ్రామస్తులు



**మోమిన్‌పేట్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):**మోమిన్‌పేట్ మండలంలోని దుర్గం చెరువు గ్రామంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుడిని గ్రామంలోని మహిళలు, యువత, చిన్నారులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల సభ్యులు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ తదితరులు కలిసి ఊరేగింపుగా తీసుకెళ్లి దుర్గం చెరువులో నిమజ్జనం చేశారు.
డప్పుల మోతలు, భక్తి గీతాలు, ఆటపాటలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. పోలీసుల సహకారంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జనం ప్రశాంతంగా జరిగిందని గ్రామస్తులు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన గణేష్ లడ్డూ వేలంలో పెద్ద లడ్డూను చిన్నరాజు రూ.31,000కు దక్కించుకోగా, చిన్న లడ్డూను మంగళ లక్ష్మయ్య తండ్రి సాయన్న రూ.6,000కు దక్కించుకున్నారు. లడ్డూ వేలంలో పాల్గొన్న వారిని గ్రామస్తులు అభినందించి ఆశీర్వదించారు. కార్యక్రమం అనంతరం గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో గణనాథుడికి వీడ్కోలు పలికారు.

# ఏబ్బనూర్ అడవిలో మొండెం లేని వ్యక్తి మృతదేహం లభ్యం

జిల్లాలో కలకాలం రేపిన మృతదేహం
పోలీసులకు సమాచారం ఇచ్చిన మేకల కాపరి, గ్రామస్తులు



**ధారూర్, సెప్టెంబర్ 18( ప్రజా జ్యోతి )** ఏబ్బనూర్ అడవిలో మొండెం లేని వ్యక్తి మృతదేహం లభ్యం కావడంతో జిల్లాలో కలకాలం రేపింది. మండల పరిధిలోనీ ఎబ్బనూర్ గ్రామానికి చెందిన మేకల కాపరి ఉరడి యాదయ్య తన మేకలను తీసుకుని గ్రామ శివారులో గల అడవిలోకి వెళ్లగా అతనికి ఏదో దుర్వాసన రావడంతో కాలువ ఒడ్డున గల చెట్ల పొదల్లో చూడగా తల మొండెం లేని ఒక మగ వ్యక్తి శవం కనిపించడంతో గ్రామస్తులకు చెప్పడంతో వారు పోలీస్ స్టేషన్ కి సంచారం అందించారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకుని చుట్టు పక్కల పరిశీలించగా కొంత దూరంలో పుర్రె మరియు ఎముకలు లభ్యమయ్యయన్నారు. ఘటన స్థలాని వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, ధారూర్ సి.ఐ రఘు రామ్ పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి లోతైన కోణంలో దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రాఘవేందర్ తెలిపారు.

# గణేష్ సురక్ష సంకల్పం-2026 గణేష్ మండపాల వద్ద రోడ్డు భద్రత పై అవగాహన






**ఉప్పల్,సెప్టెంబర్ 18, ప్రజా జ్యోతి** :గణేష్ సురక్ష సంకల్పం 2026 కార్యక్రమంలో భాగంగా వివిధ గణేష్ వంటపాల వద్ద రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా భక్తులు, కాలనీ వాసులు, గణేష్ మండపాల నిర్వాహకులు సహచరి అభ్యర్థులకు హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, లేన్ క్రమశిక్షణ, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్ నివారణ, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకపోవడం మరియు డిఫెన్సివ్ డ్రైవింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు:1. చిలుకానగర్: శ్రీ జి .శ్రీనివాస్ అడిషనల్ డీసీపీ . ట్రాఫిక్, ఎల్ బి నగర్ ; జి . నాగరాజు ఎస్ హెచ్ ఓ ట్రాఫిక్ ఉప్పల్,రామలింగ రెడ్డి, ఎస్ హెచ్ ఓ ఉప్పల్, ఎస్సై సమత, 2. నాచారం: ధనుంజయ ఎస్ హెచ్ ఓ నాచారం ఎస్సై మధు ట్రాఫిక్ ఉప్పల్ ఏఎస్ఐ మాధవరావు ఉప్పల్ ట్రాఫిక్ 3. ప్రగతి నగర్, రామంతాపూర్ గవర్దన్ నాయక్ ఆర్ ఐ ఉప్పల్ ట్రాఫిక్ రవి కుమార్, డి ఐ ఉప్పల్ ఎస్సై మధు ఈ సందర్భంగా అధికారులు భక్తులు మండపాల నిర్వాహకులతో మాట్లాడి, ట్రాఫిక్ క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన రహదారి వినియోగం డిఫెన్సివ్ డ్రైవింగ్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాలను నివారిస్తూ, ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండేలా జాగ్రత్తలు పాటించాలని సూచించారు ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగరాజు ధన్యవాదాలు తెలిపారు

# కొప్పుల హరీశ్వర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

మూడో వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ



**పరిగి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి)**: మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్, పరిగి నియోజకవర్గానికి ఐదుసార్లు ఎమ్మెల్యేగా సేవలందించిన స్వర్గీయ కొప్పుల హరీశ్వర్ రెడ్డి మూడో వర్ధంతి సందర్భంగా పరిగి మున్సిపల్ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. క్షేత్రస్థాయి నాయకుడిగా ప్రజా సేవను ప్రారంభించి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ స్థాయికి ఎదిగిన కొప్పుల హరీశ్వర్ రెడ్డి పరిగి ప్రాంత అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు.పరిగి గడ్డపై చెరగని ముద్ర వేసిన ప్రజా నాయకుడిగా ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారని అన్నారు. ఆయన చూపిన అభివృద్ధి బాట, రాజకీయ విలువలు, ప్రజాసేవ పట్ల అంకితభావం నేటి తరానికి ఆదర్శమని అన్నారు.ప్రజల కోసం ఆయన చేసిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు చిరస్మరణీయమని, నాయకులు మరణించినా వారి ఆశయాలు, సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని మీర్ తాహేర్ అలీ అన్నారు.

# ఇంటింటి సర్వేతోనే ఓటర్ల జాబితా సవరణ పూర్తి చేయాలి: కలెక్టర్ దీపక్ తివారీ

పరిగి మున్సిపల్ హెల్ప్ డెస్క్ తనిఖీ -- భౌతిక ధృవీకరణ, విస్తృత ప్రచారానికి అధికారులకు ఆదేశాలు
ఓటర్ల జాబితా సవరణపై కలెక్టర్ సమీక్ష



**పరిగి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) నిబంధనల మేరకు ప్రత్యేక నిరంతర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, అలాగే రెవెన్యూ డివిజనల్ అధికారి యం. వాసుచంద్ర పరిగి మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కె. మల్లేష్, ఎంపీడీఓ ఎహరిప్రియ రెడ్డి, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ అనిల్ బాబు తదితర అధికారులతో కలిసి సవరణ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) కేవలం వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా సమాచార సేకరణకు పరిమితం కాకుండా ప్రతి ఇంటికి వెళ్లి భౌతికంగా సర్వే నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఓటర్ల దరఖాస్తుల స్వీకరణ, మార్పులు, కొత్తగా పేర్ల చేర్పు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటర్ల జాబితాలో తమ వివరాలు సరిచూసుకొని అవసరమైన దరఖాస్తులు సమర్పించేలా విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు సమాచారం చేరవేసేందుకు స్వచ్ఛ భారత్ మున్సిపల్ వాహనాల మైకుల ద్వారా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని అధికారులు సూచించారు.

## ఫార్ములా ఈ-రేసు కేసులో
# కోర్టుకు హాజరైన కేటీఆర్, అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి, కిరణ్ మల్లేశ్వరరావు

**హైదరాబాద :** ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో నమోదైన కేసు విచారణకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హైదరాబాద్‌లోని నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. ఆయనతో పాటు ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరరావు కూడా న్యాయస్థానం ముందుకు వచ్చారు. గతంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈ-రేస్ కోసం హెచ్ఎండీఏ నిధుల నుంచి సుమారు రూ. 55 కోట్లను విదేశీ సంస్థకు బదిలీ చేయడంపై ఏసీబీ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఎలాంటి ముందస్తు అనుమతులు పొందకుండా, ఆర్థిక నిబంధనలు, ప్రామాణిక విధివిధానాలను ఉల్లంఘించి ఈ నిధులను కేటాయించారనే ఆరోపణలతో దర్యాప్తు సంస్థ చార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఏసీబీ సమర్పించిన నివేదికను పరిగణనలోకి తీసుకున్న ప్రత్యేక కోర్టు, నిందితులకు ఇదివరకే సమన్లు జారీ చేసింది. గత విచారణ సమయంలో కేటీఆర్ వ్యక్తిగత కారణాల వల్ల మినహాయింపు కోరగా, విచారణ ఈనాటికి వాయిదా పడటంతో ఆయన ప్రత్యక్షంగా హాజరయ్యారు.



**కేటీఆర్ సిబ్బంది విచారణ: సీసీటీవీ ఫుటేజ్ భద్రపరచండి**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పీఏ, పీఆర్వోల విచారణకు సంబంధించిన కీలకమైన సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని సైఫాబాద్ పోలీసులను తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. సెప్టెంబర్ 14న వారు పోలీస్ స్టేషన్‌కు వచ్చి వెళ్లిన సమయానికి సంబంధించిన ఫుటేజీని భద్రంగా ఉంచాలని జస్టిస్ టి. మాధవి దేవి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. సెప్టెంబర్ 7న అసెంబ్లీ వద్ద చోటుచేసుకున్న గందరగోళానికి సంబంధించి, సెప్టెంబర్ 14న కేటీఆర్ పర్సనల్ అసిస్టెంట్ కుంభా మహేందర్ రెడ్డి, పీఆర్వో మహేశ్ మాణిక్యలను పోలీసులు విచారణకు పిలిచారు. అయితే, పోలీస్ స్టేషన్‌లో విచారణ జరుగుతున్న సమయంలో ముసుగులు ధరించిన కొందరు వ్యక్తులు తమపై ఆయుధాలతో దాడికి యత్నించారని, ఆ సమయంలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని ఆరోపిస్తూ వారు హైకోర్టును ఆశ్రయించారు. తమను మధ్యాహ్నం 2 గంటల వరకు వేచి ఉండేలా చేశారని, ఆ తర్వాత కొందరు వ్యక్తులు గుంపుగా విచారణ గదిలోకి ప్రవేశించి దుర్భాషలాడారని పిటిషనర్ల తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దాడి యత్నంపై ఫిర్యాదు చేసేందుకు పోలీసులు నిరాకరించారని కూడా ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ ఆరోపణలను హోం శాఖ ప్రభుత్వ న్యాయవాది తోసిపుచ్చారు. ఇవన్నీ పచ్చి అబద్ధాలని ఆయన స్పష్టం చేశారు. ఓ కార్యక్రమానికి డీజే అనుమతి కోసం కొందరు వ్యక్తులు పోలీస్ స్టేషన్‌కు వచ్చారని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ఇప్పటికే ఫిర్యాదు నమోదైందని కోర్టుకు వివరించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, పిటిషనర్లు తదుపరి విచారణకు హాజరైనప్పుడు వారికి తగిన రక్షణ కల్పించాలని పోలీసులను ఆదేశించింది. ఈ పిటిషన్‌పై రెండు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని హోం సెక్రటరీ, డీజీపీ, హైదరాబాద్ పోలీస్ కమిషనర్, డీసీపీ, ఖైరతాబాద్ ఏసీపీలకు నోటీసులు జారీ చేసింది.

# కార్యకర్తలే నా బలం.. బాధపడి ఉంటే క్షమించండి

**అడ్డతీగల సమావేశంలోని మాటలను పూర్తి సందర్భంలో చూడాలి**

**ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి**



**రాజవొమ్మంగి:** అడ్డతీగలలో గతంలో జరిగిన సమావేశంలో తాను మాట్లాడిన మాటల్లోని కొన్ని భాగాలు మాత్రమే సామాజిక మాధ్యమాల్లో ప్రచారంలోకి వచ్చాయని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి తెలిపారు. శుక్రవారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ విషయంపై వివరణ ఇచ్చారు. సమావేశంలో తాను మాట్లాడిన పూర్తి విషయాన్ని కాకుండా, కొన్ని మాటలను మాత్రమే విడిగా తీసుకుని ప్రచారం చేయడం వల్ల తన మాటల అసలు ఉద్దేశం వేరుగా అర్థమయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆమె తెలిపారు. ఆ సమావేశంలో ఏ పరిస్థితుల్లో మాట్లాడాల్సి వచ్చింది, ఏ సందర్భంలో ఆ మాటలు వచ్చాయి, వాటి వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటో పూర్తి వీడియో చూస్తే స్పష్టంగా అర్థమవుతుందని చెప్పారు. కార్యకర్తలతో మాట్లాడే సమయంలో తాను కొంత కఠినంగా మాట్లాడి ఉంటే, ఆ మాటల వల్ల ఎవరైనా బాధపడి ఉంటే తనను క్షమించాలని ఎమ్మెల్యే మనస్ఫూర్తిగా కోరారు. కార్యకర్తలను బాధపెట్టాలనే ఉద్దేశంతో తాను ఎప్పుడూ మాట్లాడలేదని తెలిపారు. “కార్యకర్తలు ఉంటేనే నేను ఉన్నాను. నా ఒక్కరి సంకల్పంతోనే నేను ఎమ్మెల్యే కాలేదు. కార్యకర్తల బలం, వారి నమ్మకం, వారి కష్టంతోనే ఈరోజు రంపచోడవరం నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేసే అవకాశం నాకు వచ్చింది” అని శిరీష దేవి అన్నారు. కుటుంబంలో ఏదైనా సమస్య వచ్చినప్పుడు దాన్ని సరిచేయడానికి కొన్నిసార్లు కుటుంబ సభ్యులతో గట్టిగా మాట్లాడాల్సి వస్తుందని, అదే భావనతో ఆ సమయంలో కార్యకర్తలతో మాట్లాడానని ఆమె వివరించారు. కార్యకర్తలను తాను కేవలం రాజకీయంగా తనతో పనిచేసే వారిగా కాకుండా కుటుంబ సభ్యులుగానే భావిస్తానని తెలిపారు. తన మాటల్లో కఠినత కనిపించి ఉండొచ్చని, అయితే వాటిని పూర్తి సందర్భంలో చూస్తే ఆ సమయంలో తాను చెప్పాలనుకున్న విషయం స్పష్టమవుతుందని ఆమె పేర్కొన్నారు. తన మాటల వల్ల ఏ కార్యకర్త మనసైనా నొచ్చి ఉంటే పెద్ద మనసుతో తనను క్షమించాలని కోరారు. కార్యకర్తల నమ్మకం, సహకారం తనకు ఎప్పటికీ ముఖ్యమని పేర్కొన్న ఎమ్మెల్యే, గత సమావేశంలో జరిగిన విషయాన్ని కొన్ని మాటల ఆధారంగా కాకుండా పూర్తి వీడియో, పూర్తి సందర్భాన్ని పరిగణనలోకి తీసుకుని అర్థం చేసుకోవాలని కోరారు.

# వైష్ణవీ భర్త దారుణ హత్య
# అన్నంత పనీ చేసిన సంతోష్..

**కరీంనగర్ :** యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో ప్రధాన నిందితుడైన ఆమె భర్త చిత్తరి హరిబాబు (26)ను తానే చంపానంటూ వైష్ణవి సోదరుడు సంతోష్ ఓ సెల్ఫీ వీడియో విడుదల చేశాడు. నిజామాబాద్‌లో గురువారం పట్టపగలు నడిరోడ్డుపై దుండగులు హరిబాబును కిరాతకంగా నరికి చంపారు. ఈ హత్య జరిగిన కొన్ని గంటల్లోనే సంతోష్ ఈ వీడియోను విడుదల చేస్తూ పోలీసులకు లొంగిపోతున్నట్టు ప్రకటించాడు. వైష్ణవి హత్యకేసులో గత కొంతకాలంగా బెయిల్‌పై బయట ఉన్న హరిబాబు, తన తల్లితో కలిసి నిజామాబాద్‌లోని ఇంద్రాపూర్‌లో నివాసం ఉంటున్నాడు. రాజరాజేంద్ర చౌరస్తాలో మొక్కజొన్న కంకులు అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం, దాహం వేయడంతో పక్కనే ఉన్న చాట్‌బండి వద్దకు నీళ్ల కోసం వెళ్లాడు. అదే సమయంలో కారులో వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు అతడిపై దాడి చేశారు. ఒక వ్యక్తి కారులో నుంచి దిగి, పదునైన ఆయుధంతో హరిబాబు తలపై విచక్షణారహితంగా నరికాడు. కేవలం 10 సెకన్లలో 9 సార్లు కత్తితో నరికినట్లు సీసీ కెమెరాల్లో రికార్డయింది. తీవ్ర రక్తస్రావంతో హరిబాబు అక్కడికక్కడే మరణించాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలించారు. ఈ ఏడాది మార్చి 16న జగిత్యాల జిల్లా కోరుట్లలో తన భార్య, నాలుగు నెలల గర్భిణి అయిన వైష్ణవి (19)ని హరిబాబు గొంతు నులిమి, కత్తితో పొడిచి హత్య చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. ఈ కేసులో అరెస్టయిన హరిబాబు, ఇటీవల బెయిల్‌పై బయటకు వచ్చాడు. అయితే, తన చెల్లి హత్య కేసులో ప్రభుత్వం న్యాయం చేయలేకపోయిందని, అందుకే తానే హరిబాబును హత్య చేశానని వైష్ణవి సోదరుడు సంతోష్ వీడియోలో తెలిపాడు. “నా చెల్లిలి హత్య కేసులో ప్రభుత్వం న్యాయం చేయలేకపోయింది. హరిబాబును నేనే చంపా. పోలీసులకు లొంగిపోతున్నా. నాకు శిక్ష పడకుండా ప్రజలు మద్దతు ఇవ్వాలి” అని సంతోష్ ఆ వీడియోలో కోరాడు. కోరుట్లకు చెందిన హరిబాబు, మాదాపూర్ గ్రామానికి చెందిన వైష్ణవి ప్రభుత్వాసుపత్రిలో స్వీపర్లుగా పనిచేస్తూ ప్రేమించుకున్నారు. 14 నెలల క్రితం పెళ్లి చేసుకుని, వైష్ణవి పుట్టింట్లోనే కాపురం పెట్టారు. ఆమె యూట్యూబ్ రీల్స్ చేస్తూ గుర్తింపు తెచ్చుకుంది. అయితే, కొద్దికాలానికే ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో, గర్భిణి అని కూడా చూడకుండా వైష్ణవిని హరిబాబు హత్య చేశాడు. వైష్ణవి తన కుటుంబంలో ఏకైక ఆడపిల్ల కావడంతో పాటు, ఆమెకు సొంత, సమీప బంధువుల కుమారులు కలిపి మొత్తం 13 మంది సోదరులు ఉన్నారు. వారందరికీ ఆమె అంటే ప్రాణం. ఆమె హత్యను జీర్ణించుకోలేకపోయిన సోదరులు, హరిబాబును కఠినంగా శిక్షించాలని, లేదంటే తామే చంపేస్తామని అప్పట్లో ప్రతినబూనారు. అన్నంత పనీ ఇప్పుడు చేయడం కోరుట్లలో చర్చనీయాంశంగా మారింది. ఆరు నెలల వ్యవధిలో జరిగిన ఈ రెండు హత్యలు ఇరు కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిల్చాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న టూ టౌన్ పోలీసులు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీమ్స్ సాయంతో సీసీటీవీ ఫుటేజీలను నిశితంగా పరిశీలిస్తున్నారు. వైష్ణవి కుటుంబ సభ్యుల ప్రమేయంపై పోలీసులు తొలి నుంచి అనుమానాలు వ్యక్తం చేస్తున్నప్పటికీ, సంతోష్ చేసిన ప్రకటనతో దర్యాప్తు వేగం పుంజుకుంది. చట్టం తన పని తాను చేసుకుపోతుందనే నమ్మకం సన్నగిల్లి, బాధితులే నేరుగా రివెంజ్ కు పాల్పడడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. వ్యవస్థల వైఫల్యమే ఇలాంటి దారుణాలకు ఆస్కారం ఇస్తోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి





## పింఛన్ కోసం భారీగా దరఖాస్తులు

**బషీరాబాద్ మండలంలో 1,198 మంది ఎదురుచూపులు**

**వితంతు పింఛన్‌కు అత్యధికంగా 739 దరఖాస్తులు**



**బషీరాబాద్ సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని 39 గ్రామపంచాయతీల పరిధిలో వివిధ రకాల పింఛన్ల కోసం మొత్తం 1,198 మంది దరఖాస్తు చేసుకున్నారు. పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో వితంతువులు 739 మంది, ఒంటరి మహిళలు 171 మంది ఉన్నారు. అదేవిధంగా వికలాంగుల పింఛన్ కోసం 274 మంది, తాడి టాపర్ల పింఛన్ కోసం 14 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 1,198 దరఖాస్తులు వచ్చినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. దరఖాస్తుల పరిశీలన పూర్తయిన అనంతరం అర్హత కలిగిన వారికి నిబంధనల ప్రకారం పింఛన్లు మంజూరు చేయాలని దరఖాస్తుదారులు ఆశిస్తున్నారు.

## సామాజిక సేవలో కంజర్ల విజయలక్ష్మి

**తాండూర్ నియోజకవర్గంలో మహిళా రిజర్వేషన్‌పై ఆసక్తి**

**ప్రతిరోజూ ఏదో ఒక గ్రామంలో సేవా కార్యక్రమాలు**

**గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు**







**బషీరాబాద్, సెప్టెంబర్ 18, ప్రజా జ్యోతి:** తాండూర్ నియోజకవర్గంలో సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా కంజర్ల విజయలక్ష్మి ప్రజల్లోకి వెళ్తున్నారు. ప్రతిరోజూ ఏదో ఒక గ్రామంలో వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ గ్రామాలలో మహిళలు కంజర్లకు హారతిలతో స్వాగతం పలుకుతున్నారు. గర్భిణీ స్త్రీల ఇంటి దగ్గరికి వెళ్లి కలవడం జరుగుతుంది. ముఖ్యంగా గర్భిణీలకు శ్రీమంతం, ఒక అక్క లాగా ఒక చెల్లి లాగా కొన్ని గ్రామాలలో గ్రామస్తులకు రాఖీలు కట్టడం, పొలాల్లో వెళ్లి మహిళలను కలుస్తూ నాట్లు వేయడం సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ వారికి అవసరమైన వస్తువులు అందించడం, మహిళలతో మమేకమవడం వంటి కార్యక్రమాలపై ఆమె దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో మహిళలను కలుస్తూ వారి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారని అనుచరులు పేర్కొంటున్నారు.

ఇటీవల స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ల అంశం నేపథ్యంలో తాండూర్ నియోజకవర్గంలో మహిళా నాయకుల రాజకీయ ఆసక్తిపై చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో విజయలక్ష్మి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారుతున్నాయి. అయితే ఆమె రాజకీయంగా ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం సామాజిక సేవా కార్యక్రమాలకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆమె వర్గీయులు చెబుతున్నారు.

## కన్నుల పండుగ ఏకదంతుని శోభాయాత్ర





**యాలాల్ సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** యాలాల మండల పరిధిలోని హాజీపూర్ గ్రామంలో విగ్నేశ్వర స్వామి శోభాయాత్ర నా భూతో నా భవిష్యత్ అన్న విధంగా ముందుకు సాగింది. మాజీ సర్పంచ్ ఒంగనిబాయి శ్రీనివాస్ ఆధ్వర్యంలో లడ్డు వేలం వేసిన అనంతరం, శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. గ్రామ యువతను ఉత్సాహపరిస్తూ, గ్రామ ప్రజలందరినీ కలుపుకొని ఆద్యంతం సాగిన శోభాయాత్ర పండుగ కనుల పండుగా సాగింది. అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ గూరు మల్లేష్ ఇతర యూత్ సభ్యులు విగ్నేశ్వర శోభాయాత్రలో పాల్గొన్నారు. యువత చేసిన డ్యాన్సులు శోభాయాత్రకే వన్నె తెచ్చాయి. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఒంగనిబాయి శ్రీనివాస్, సర్పంచ్ కావలి సునీత, ఉప సర్పంచ్ కవిత గ్రామ ప్రజలందరూ విగ్నేశ్వర స్వామి కృపతో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఏబ్బనూర్ అడవిలో మొండెం లేని వ్యక్తి మృతదేహం లభ్యం

జిల్లాలో కలకాలం రేపిన మృతదేహం
పోలీసులకు సమాచారం ఇచ్చిన మేకల కాపరి, గ్రామస్తులు




**ధారూర్, సెప్టెంబర్ 18( ప్రజా జ్యోతి )** ఏబ్బనూర్ అడవిలో మొండెం లేని వ్యక్తి మృతదేహం లభ్యం కావడంతో జిల్లాలో కలకాలం రేపింది. మండల పరిధిలోనీ ఎబ్బనూర్ గ్రామానికి చెందిన మేకల కాపరి ఉరడి యాదయ్య తన మేకలను తీసుకుని గ్రామ శివారులో గల అడవిలోకి వెళ్లగా అతనికి ఏదో దుర్వాసన  రావడంతో కాలువ ఒడ్డున గల చెట్ల పొదల్లో చూడగా తల మొండెం లేని ఒక మగ వ్యక్తి శవం కనిపించడంతో గ్రామస్తులకు చెప్పడంతో వారు పోలీస్ స్టేషన్ కి సంచారం అందించారు. వెంటనే  ఘటన స్థలానికి చేరుకుని చుట్టు పక్కల పరిశీలించగా కొంత దూరంలో పుర్రె మరియు ఎముకలు లభ్యమయ్యాయన్నారు. ఘటన స్థలాని వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, ధారూర్ సి.ఐ రఘు రామ్ పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి లోతైన కోణంలో  దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రాఘవేందర్ తెలిపారు.